కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 362 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి. గురువారం ఏప్రిల్ 10, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

● ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం ● మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం,

వివరాలు 2లో



## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

● వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు ● తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం ● ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా ● బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ

# మోడీ దేశానికి తీవ్ర నష్టం



☛ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం ☛రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం ☛తెలంగాణ విముక్తికి పటేల్ కారణం ☛తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు ☛అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

**అహ్మదాబాద్,9(తెలుగు వెలుగు):** ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయ మొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి

వివరాలు 2లో

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

● కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం
● వారి వాటా వారికి దక్కడంలో అవకాశం
● అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బిజెపి
● రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్
● అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్

**అహ్మదాబాద్,9(తెలుగు వెలుగు):** కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు.



అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే

వివరాలు 2లో



## కోలుకుంటున్న మార్క్ శంకర్

- మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు

**అమరావతి,9(తెలుగు వెలుగు):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

వివరాలు 2లో

## వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ

- కాంగ్రెస్ నిర్వాకంపై మండిపడ్డ కెటిఆర్



**హైదరాబాద్,9(తెలుగు వెలుగు):** జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ

వివరాలు 2లో

## మూడ్రోజుల పాటు ఈదురు గాలులతో వర్షాలు

- వాతావరణ విభాగం ప్రకటన





## భారత్‌కు మరో 26 రఫేల్ యుద్ధ విమానాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ(సీసీఎస్) భారతదేశంలోనే అతిపెద్ద ఫైటర్ జెట్ ఒప్పందాన్ని ఆమోదించింది. భారత నావికాదళం కోసం ఫ్రాన్స్ నుంచి 26 రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి అనుమతి ఇచ్చింది. రూ. 63,000 కోట్ల అగ్రిమెంట్‌పై త్వరలో ఇరు దేశాల ప్రతినిధులు సంతకాలు చేయనున్నారు. ఈ ఒప్పందంలో 22 సింగిల్-సీటర్, నాలుగు ట్విన్-సీటర్ రాఫెల్ మెరైన్ జెట్‌లు ఉన్నాయి. ఒప్పందంపై సంతకం చేసిన ఐదు సంవత్సరాల తర్వాత రాఫెల్ M జెట్‌ల డెలివరీలు ప్రారంభమవుతాయని తెలుస్తోంది.

## సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం

☛సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి

☛పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీటీమ్: ☛డీజీపీ జితేందర్ వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ-మ్‌ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీ షటిల్ బస్సులు అందుబాటులోకి తేవడం వంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా, ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ జితేందర్ మాట్లాడుతూ,

వివరాలు 2లో

## కెసిఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ పడగొట్టిండు: హరీశ్ రావు



**హైదరాబాద్,9(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. ఏడాదిన్నరలోనే రేవంత్ పడగొట్టిండని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సంగారెడ్డిలో మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయి ందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేదని.. కానీ, ఇప్పుడు దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు పడిపోయిందని విమర్శించారు. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే.. తెలంగాణ కేవలం 5శాతం మాత్రమే వృద్ధిరేటు సాధించిందని చెప్పారు. రాష్ట్రమంతా కేసీఆర్ వైపు చూస్తు న్నదని.. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో నీళ్ళేవో అర్థం అయిపోయిందన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప.. చేతలు లేవు అన్నది ప్రజలకు అర్థమయిందని అన్నారు. కేసీఆర్ సాగు భాష మాట్లాడితే.. రేవంత్ రెడ్డిది సావు భాష మాట్లాడుతున్నాడని హరీష్ రావు మండిపడ్డారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల మధ్య భద్రత విషయంలో అంతరాన్ని తగ్గించడమే ఈ సమావేశ ఉద్దేశం అన్నారు. పరిశ్రమల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు- జితేందర్ తెలిపారు. 100 డయల్ సేవలు మెరుగు పడటంతోపాటు పోలీస్ పనితీరు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి పోలీస్ భద్రతపై ఆధారపడి ఉంది. శాంతి భద్రతలను కాపాడడంలో మా బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తున్నాం, అని డీజీపీ జితేందర్ తెలిపారు. ఈ సమావేశం వాణిజ్య, పరిశ్రమల రంగం నుంచి విశేష స్పందన పొందింది. భద్రత , నిఘాపై ప్రభుత్వ నిర్ణయాలు పరిశ్రమల విశ్వాసాన్ని పెంచుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది.

# సీనియర్ ఐఎఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

## - తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు

**హైదరాబాద్,9(తెలుగు వెలుగు):** సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ- ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణి ప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

# మాజీ గవర్నర్ తమిళసైకి పితృ వియోగం

## - సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తండ్రి,తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళ సై కి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ




**● వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు ● తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం ● ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా ● బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ**

**ముంబై,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు-తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్‌ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.

# మోడీ దేశానికి తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్‌ఎస్‌ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

(మొదటి పేజీ తరువాయి)




ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్న ట్లు తెలు స్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకు ంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫొటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

# మూడ్రోజుల పాటు ఈదురు గాలులతో వర్షాలు

**● వాతావరణ విభాగం ప్రకటన**



**హైదరాబాద్,9(తెలుగు వెలుగు):** భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు- సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు- ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది. ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10 తేదీల్లో అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే వ్యవసాయదారులు తమ పంటలను సంరక్షించేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించింది.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
గురువారం, 10 ఏప్రిల్ 2025









గుమ్మడిదల మండలం ఎమ్మార్వోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పరమేశం గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ మరియు యం నరేందర్ రెడ్డి, తులసి దాస్, ఆంజనేయులు యాదగిరి, విజయ్ కుమార్ గిరిప్రసాద్, యాదగిరి, సంతోష్ రెడ్డి, హరీశ్, వీరస్వామి కుమార్, మురళి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అమీన్పూర్ అధ్యక్షులు అనిల్ చారి ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యుల సదస్సు ఈకార్యక్రమ ముఖ్య అతిది సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు. మాట్లాడుతూ వికసిద్ భారత్ తదితర అంశాలపై బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదేలి రవీందర్ గారు, రమేష్ గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆగా రెడ్డి గారు, సీనియర్ నాయకులు కృష్ణ మూర్తి చారి.గారు మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



గుమ్మడిదల మండలం తహసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పరమేశంని కలవడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోతురాజు సుధాకర్, మల్లేష్, మోహన్ బాబు,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆల్విన్ కాలనీలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని సాయి ఫంక్షన్ హాల్ లో కందుకూరి జై శంకర్ కూతురి వివాహ వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించండి

- షాద్ నగర్‌లో రోడ్డెక్కిన అధికార కాంగ్రెస్ పార్టీ
- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం
- చౌరస్తాపై ఆందోళన చేపట్టిన షాద్ నగర్ కాంగ్రెస్ శ్రేణులు







**షాద్ నగర్:** దేశవ్యాప్తంగా పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులుషాద్ నగర్ లో రోడ్డెక్కారు. షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను తగ్గించాలని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు నాగమణి, కాంగ్రెస్ గిరిజన నేత రఘు నాయక్, చెన్నయ్యలు మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి వర్గాలపై సిలిండర్ ధరను రూ.50 పెంచి భారం మోపడం సరైంది కాదన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు రఘు నాయక్, అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం, గూడ వీరేశం, అమేర్, విజయ్ కుమార్ రెడ్డి, వీరేశం, జ్బుమద్ ఖాన్, అందే మోహన్ ముదిరాజ్, మదన్ మోహన్ రెడ్డి, అన్వర్, సందీప్ గౌడ్, నాగమణి, కృషావేణి, వర్ష గౌడ్, ముబారక్ అలీ ఖాన్,ఖదీర్, శ్రీధర్, రవితేజ, అర్జున్ లక్ష్మన్, అనిల్ సత్తయ్య, చంద్రశేఖర్ అప్ప, ప్రదీప్, మధు, నీళ్ల రవీందర్ గౌడ్, సత్తయ్య, సాయి, జగదీశ్, కరుణాకర్, నక్క బలరాజ్, దిలీప్,వాసు,వంశీ గౌడ్,,తదితరులు పాల్గొన్నారు

# పేదవారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతోనే సన్న బియ్యం పంపిణీ: సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

- దేశంలో ఎక్కడా లేని విధంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ: బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రతి పేదవాడికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో సన్న బియ్యం పథకం ప్రారంభించబడిందని మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సన్న బియ్యం పథకం దేశంలోనే మొట్టమొదటిదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేదవాడి ముఖంలో ఆనందం వ్యక్తమవుతోంది అన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు బాలనగర్ కు చెందిన రవి ముదిరాజ్ ఆహ్వానం మేరకు బుధవారం బండి రమేష్ తో పాటు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రవి గృహంలో సన్న బియ్యం భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదవాడి సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేదవాడి ముఖంలో ఆనందం వ్యక్తమవుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప రెడ్డి ,శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్ ,మధుసూదన్, లక్ష్మయ్య, శివ చౌదరి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మబండలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని రాంకీ జోనల్ ఇంచార్జ్ రవి నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ వేసవిలో డంపింగ్ యార్డ్ కార్మికుల, సామాన్య ప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఎండలకు ఇబ్బంది పడకుండా తమ యొక్క దాహాన్ని తీర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అందరికి సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, వాలి నాగేశ్వరరావు, శివ కృష్ణ, ఎస్.ఆర్.పి గోపాల్ నాయల్, డంపింగ్ ప్రెసిడెంట్ డి.కృష్ణ, ఎం.అంజి, ఏ. జయన్న, జి.ఎస్ మల్లికార్జున, టి.రవీందర్, ఎం.నాగరాజు, ఎం.రంగస్వామి, ఎం.మహేష్, ఎం.నారాయణ, శివ, శ్రీను, జి.ఎచ్.ఎం.సి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అధికారులను సన్మానించిన హిందూ వాహిని

- శ్రీరామ శోభాయాత్ర విజయవంతం సందర్భంగా సన్మానం
- షాద్ నగర్ ఎసిపి రంగస్వామి, సీఐ విజయ్ కుమార్‌లను కలుసుకున్న హిందు వాహిని నేతలు





**షాద్ నగర్ :** శ్రీరామ నవమి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన శ్రీరామ శోభా యాత్ర విజయవంతం కావడంలో పోలీస్ శాఖ వారు క్రియాశీల పాత్ర పోషించారని హిందు వాహిని నాయకులు పోలీసు శాఖ అధికారులను సన్మానించారు. శోభయాత్రకు పూర్తి బందోబస్త్ కల్పించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి, షాద్ నగర్ టౌన్ సీఐ విజయ్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందు వాహిని నాయకులు చెట్ల వెంకటేశ్, హిందు వాహిని అధ్యక్షుడు గుడాల రమేష్,హిందు వాహిని జిల్లా కో కన్వీనర్ సల్ల మహేష్,అమ్మాపూర్ శేఖర్ గౌడ్,పద్మ వెంకటేష్, శివశంకర్, రఘు,శ్రీనాథ్,ఆర్కే,అజయ్,శ్రీను,భరత్, శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై అభివృద్ధి పనులపై ఎంపీకి వినతి పత్రం అందజేత...

- వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఈటల రాజేంద్రను కలిసిన బిజెపి నేతలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లలో సమస్యల పరిష్కారంతోపాటు వివిధ అభివృద్ధి పనులపై సహకరించాలని కోరుతూ బిజెపి నాయకులు పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన పలువురు బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ ని కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వినతి పత్రం అందించగా అభివృద్ధి విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, కెపిహెచ్బి కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు జి. రమేష్, పిట్ల మనోహర్,కొత్తూరి రమేష్, డివిజన్ అధ్యక్షులు ఎర్రస్వామి, కిరణ్ కుమార్ మహిళా నాయకులు శివరంజని, శ్రీలత, రూప తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు తప్పనిసరి...

- రమ్య గ్రౌండ్ సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అవసరమని కూకట్పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. జనసైనికులు సలాది శంకర్, పుప్పాల అంజి,సుంకర సత్యసాయి ల ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం లోని రమ్య గ్రౌండ్ సెంటర్ వద్ద కేపిహెచ్బి మూడవ ఫేజ్లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం జనసేన కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రత్యేక అతిధులుగా మోతెపల్లి భరత్ కుమార్, తోట రమేష్, అట్లూరి దీపక్ విచ్చేసారు.ఈ సందర్భంగ ప్రేమ కుమార్ మాట్లాడుతు గత ఐదు సంవత్సరాలుగ రమ్య గ్రౌండ్ సెంటర్లో చలివేంద్ర ద్వారా వేసవి ఎండలలొ అలసిన బాటసారులకు మజ్జిగ , చల్లటి నీరు అందించిన జన సైనికుల సేవా దృక్పదమునకు అభినందిస్తూ కూకట్పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలొ ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులకు సూచనలు ఇచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, ఎన్.నాగేంద్ర , వేముల మహేష్, కలిగినీడిప్రసాద్, భరత్, రాము, సుబ్బు, వాసు, స్వామి, దొరబాబు, పోలేబోయిన శ్రీనివాస్,మండల రమేష్, పులగం సుబ్బు , వీర మహిళలు యాల్లా శిరీష, అనిత గాలి పాల్గొన్నారు.

# కొల్లూరులో గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ లోని అంబేద్కర్ నగర్ వాసులు జీడిమళ్ల లక్ష్మి కి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కొల్లూర్ లో డబుల్ బెడ్రూమ్ ఇళ్లల్లో బ్లాక్ %అశీ%.94 లో ఇళ్లు లబ్ధి పొంధడం జరిగింది. బుధవారం వారి గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.

తెలుగు-వెలుగు


# బీజేపీ క్రియాశీ ల సభ్యుల సమావేశం



**తెలుగు-వెలుగు ప్రతినిధి :చేర్యాల:** బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు శ్రీ సౌడ రమేష్ గారి సూచన మేరకు ఈ రోజు మండల స్థాయిలో బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్, చేర్యాల పట్టణ అధ్యక్షులు మన్నే సత్యవర్ధన్ గారి ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యులందరితో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి హాజరైనారు. ఈ సమావేశం లో బూరుగు సురేష్ గారు మాట్లాడుతూ ఈ రోజు అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ మీద చేస్తున్న యాత్రలు బూటకం అని, ఈ రాజ్యాంగాన్ని అనేక రకాలుగా అవమానపరిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ గారిని రెండుసార్లు ఎన్నికలలో ఓడగొట్టిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీది అని,భారత రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని భారత దేశంలో ఒక మరువలేని చీకటి సామ్రాజ్యాన్ని సృష్టించి ఎమర్జెన్సీ పెట్టిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీది అని, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో సిసి రోడ్లు, అవాస్ యోజన కింద ఇండ్లు, సబ్సిడీ తో ఎరువులు, ఆయుష్మాన్ భారత్, పనికి ఆహార పథకం, గ్రామీణ సడక్ యోజన కింద రోడ్లు,ఉచిత రేషన్ సన్న బియ్యం వంటి అనేక పథకాలు మన ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారు ఇస్తున్నారని అన్నారు. గ్రామాలలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా ఈ విషయాన్ని ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందని సూచించారు ప్రతి రేషన్ షాప్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి ఫోటో పెట్టే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, మడికొండ శ్రీనివాస్,జిల్లా SC మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుర్రారం బాల్ నర్సయ్య, నాయకులు కర్క తిరుపతి రెడ్డి,ఓ బి సి మండల అధ్యక్షులు అప్పాల బాబు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పొన్నబోయిన అనిల్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి యాసరేణి లక్ష్మీపతి, బూత్ అధ్యక్షులు బాల్ రెడ్డి,నాయకులు కొట్టె చంద్రమౌళి, జూపల్లి కార్తీక్ రెడ్డి, మంచెర్ల గోపాల్ రెడ్డి,కాసుల మల్లేశం, కాల్వ మహేష్, భాను కుమార్, గర్నపల్లి రాజు, మారబోయిన మహేష్, బొజ్జ కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కె పీ హెచ్బీ కాలనీలో జై బాపు,జై భీమ్ , జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...




**కెపిహెచ్బి కాలనీ ఏప్రిల్ 9:** కూకట్పల్లి నియోజకవర్గంలోనీ కెపిహెచ్బి కాలనీలో ఏఐసీసీ పిలుపుమేరకు నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్ , జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర బుధవారం జరిగింది. కె పి హెచ్ బి మెయిన్ రోడ్ గాంధీ విగ్రహం నుండి రమ్య సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్య అతిధులుగా ఏ ఐ సి సి మెంబెర్ ఉజ్మా, పట్నం సునీతా మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సత్యం శ్రీరంగం, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి నూతన చైర్మన్గా శేరికరి వెంకట్ రెడ్డి 8 మంది కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

- నూతన ఆలయ కమిటీని ఘనంగా సన్మానించిన జిన్నారం బి ఆర్ ఎస్ నాయకులు

**జిన్నారం:** జంగం పేట్ గ్రామపంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీని ఎన్నుకొని ప్రమాణస్వీకారం చేయించి ఘనంగా సన్మానించడం జరిగింది ఆలయ కమిటీ చైర్మన్గా శేరికారి వెంకట్ రెడ్డి 8 మంది కమిటీ సభ్యులు ఎన్నిక కావడం జరిగింది వారిని ఘనంగా సత్కరించడం జరిగింది జిన్నారం నుంచి కమిటీ మెంబర్గా మధు గౌడ్ ను చైర్మన్ వెంకట్ రెడ్డిని జిన్నారం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ నిఖిల్ గౌడ్ రమేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొని చైర్మన్ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది.





## బీరంగూడ నుండి రుద్రారం వరకు
# బీఆర్ఎస్ పాదయాత్ర

- ముఖ్య అతిథులుగా హాజరైన మాజీమంత్రి హరీష్ రావు
- హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- గుమ్మడిదల మండలం బీఆర్ఎస్ నాయకులు









**పటాన్ చెరు:** నియోజకవర్గంలోని బీరంగూడ కమాన్ నుండి రుద్రారం గణేష్ దేవాలయం వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పటాన్ చెరు బీఆర్ఎస్ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ సింధు సంయుక్తంగా నిర్వహించారు. పాదయాత్ర ముగింపు అనంతరం గణేష్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కుబడులు చెల్లించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, పొన్నబోయిన వేణు, వెంకటేష్ గౌడ్, తుపాకుల రాజు, నరహరి, రుక్మారెడ్డి, సదానంద రెడ్డి, గోపాల్, ఆంజనేయులు, మురళి, అశోక్, వినోద్, వాసుదేవ రెడ్డి, దర్గా శ్రీనివాస్, సూర్యనారాయణ, సత్తయ్య, శేఖర్ గౌడ్, చంద్రారెడ్డి, యాదగిరి, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# శంకర్ పహిల్వాన్ హఠాన్మరణం

- ఏఐజీ హాస్పిటల్లో గుండెపోటుతో కొమర గోని శంకర్ గౌడ్ మరణం...
- తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న కొమరగోని....
- 2014 ఎన్నికల్లో శేరి లింగంపల్లిలో టిఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా పోటీ
- పేద ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించిన శంకర్ గౌడ్
- బిజెపి నుండి టిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్ పార్టీలలో పనిచేసిన అనుభవం...
- ఖాజా గూడాలో అంత్యక్రియలు పూర్తి...
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నిరుపేదలకు నిస్వార్ధంగా సేవలు అందించిన సీనియర్ నాయకులు కొమరగోని శంకర్ గౌడ్ అలియాస్ శంకర్ పైల్వాన్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న శంకర్ గౌడ్ ను ఏజి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించగా చికిత్స పొందుతున్న సమయంలోనే గుండెపోటు రావడంతో మరణించారు. ఆయనకు నలుగురు కుమారులు నలుగురు కుమార్తెలు ఉన్నారు. శంకర్ పహిల్వాన్ గా ప్రతీతి చెందిన కొమరగోని గౌడ్ భారతీయ జనతా పార్టీలో తన రాజకీయ అరంగేట్రాన్ని చేశారు. అనంతరం సింగిల్ విండో డైరెక్టర్ గా పనిచేసిన కుమరగోని శంకర్ గౌడ్ టిఆర్ఎస్ లో చేరి తెలంగాణ ఉద్యమంలో సైతం పాల్గొన్నారు. 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ టిఆర్ఎస్ ఇవ్వకపోవడంతో తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి టీఆర్ఎస్ నుండి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కొమరగోని శంకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కొమరుగోని శంకర్ గౌడ్ పార్థివ దేహానికి చేవెళ్ల ఎంపీ హుండా విశ్వేశ్వర్ రెడ్డి, పీఏసీ చైర్మన్ అరికెడి గాంధీ, ఫిలిం ఛాంబర్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, బిజెపి నేత రవికుమార్ యాదవ్, కాంగ్రెస్ నేత రామ్మోహన్ గౌడ్, గంగాధర్ గౌడ్ లు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. అందరినీ ఆత్మీయంగా పలకరించే కొమర గోని శంకర్ గౌడ్ పఠాన్మరణం మరణం చెందడంతో పార్టీలకతీతంగా నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన పార్తివ దేహానికి నివాళులర్పించారు. ఖాజాగూడలో నిర్వహించిన అంతిమ సంస్కారాలకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు మధ్యాహ్నం నుండి ప్రారంభమైన అంతిమయాత్ర సాయంత్రం వరకు కొనసాగింది. కొమరగోని శంకర్ గౌడ్ ఏ రాజకీయ పార్టీలో ఉన్న నిరుపేదలకు నిస్వార్ధంగా సేవలు అందించే గుణం ఆయనది. తమకు సహకారం అందించే నేత కానరాని లోకాలకు వెళ్లడంతో అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. పార్టీలకతీతంగా నేతలు కొమరగోని శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.



## సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

### - షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య



**షాద్ నగర్:** 2014లో మోదీ ప్రధానిగా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి వంటగ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరిగాయనీ సామాన్యుల నడ్డి విరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తుమ్మలపల్లి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పిట్టల రజిత వెంకటయ్య విమర్శించారు .బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె పేర్కొంటూ..2014లో రూ. 399గా ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర.. తాజా పెంపుతో రూ. 920కు చేరింది. అంటే పదకొండేండ్ల వ్యవధిలో గ్యాస్ ధరలు ఏకంగా 130. 57 శాతం పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్యారెల్ ముడిచమురు ధర నాలుగేండ్ల కనిష్టానికి చేరినప్పటికీ, దేశీయంగా ఇంధన ధరలను మాత్రం కేంద్రంలోని ఎన్డీయే సర్కారు సవరించకపోగా గ్యాస్ ధరలను పెంచింది. దీంతో కేంద్ర సర్కారు వైఖరిపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలపై అధిక భారాన్ని మోపుతున్న మోడీ ప్రభుత్వానికి రాబోయే కాలంలో మహిళలు తగిన బుద్ధి చెబుతారని పిట్టల రజిత హెచ్చరించారు

## ఆల్విన్ కాలనీలో దివంగత నేత ఆలె నరేందర్ వర్ధంతి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ లో గల నరేంద్ర పార్క్ లో దివంగత నేత, టైగర్ ఆలే నరేంద్ర 11వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.బిజెపి సీనియర్ నాయకులు బల్గూరి రంగారావు నరేందర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం అధ్యక్షులు పుట్టా శివశంకర్ నేత, వెంకటేష్ గౌడ్, కుమార చారి, నరసింహారావు, ఆర్కే చారి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## వాష్ ఇనిస్టిట్యూట్ సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి) :** వాష్ ఇనిస్టిట్యూట్, ఐ టి సి/ఎం ఎస్ కె చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బలభద్రపురం అంగన్వాడి సెంటర్ 85 లో రూ.4 లక్షల 60 వేల 350 నిధులతో మౌలిక వసతులు నిర్మించిన (టాయిలెట్, హ్యాండ్ వాష్) అంగన్వాడి భవన మరమ్మతులు, కాంపౌండ్ వాల్ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాష్ ఇనిస్టిట్యూట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి లోకరాజు, సిబ్బంది, అంగన్వాడీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఈరోజు భారతీయ జనతా పార్టీ మణుగూరు మండల పట్టణ కమిటీలు కిరాణా మర్చంట్ హాల్ నందు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యుల సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గా ఎన్నికై మొదటిసారిగా మణుగూరు వచ్చిన సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ పున్నం బిక్షపతి. జిల్లా నాయకులు లింగంపల్లి రమేష్. పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బీర రమేష్. మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు చిర్రా సరస్వతి.మీ లింగంపల్లి రమేష్ జిల్లా నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ

## గౌడ కుటుంబ మహిళలను గుడిలో నుండి వెళ్ళగొట్టి అవమానపరిచిన వీడిసి కమిటీని కఠినంగా శిక్షించాలి

**- S.రమేష్ గౌడ్, KGKS రాష్ట్ర కార్యదర్శి**



నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ కుటుంబ మహిళలను , శ్రీరామనవమి రోజు గుడిలోకి రానివ్వకుండా అవమానపరిచిన గ్రామ అభివృద్ధి కమిటీ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈరోజు వారు జిల్లా KGKS గౌరవ అధ్యక్షులు పెద్ది వెంకట రాములు, కోయేడి నర్సింహులు గౌడ్, శేఖర్ గౌడ్, కిషన్ గౌడ్, శ్రీరామ్ గౌడ్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులతో కలిసి ఆ గ్రామం వెళ్లడం జరిగింది. గౌడ కుటుంబ సభ్యులందరి ని సమావేశ పరిచి వారికి మనో ధైర్యం కల్పించడం జరిగింది. గుడిలోకి వచ్చిన మహిళలను నిర్దాక్షిణ్యంగా బయటికి పంపి అవమాన పరిచిన వారిని శిక్షించడంలో ప్రభుత్వం జాప్యం చేయవద్దని అన్నారు. వీడీసీల ఆగడాలు కుల వృత్తులు చేసే వారి పైన విపరీతంగా పెరిగిపోతున్నాయని వీటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరోధించాలన్నారు. అనంతరం స్థానిక ఎస్సై తో మాట్లాడి కేసు పెట్టించడం జరిగింది. అభివందనములతో..కోయడి నరసింహులు గౌడ్.KGKS నిజామాబాద్ జిల్లా నాయకులు.

## చేపలతో మేలైన ఆరోగ్యం: ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారంలో చేపలు ఒక ముఖ్యమైన భాగమని వారానికి కనీసం 2 సార్లు చేపలు తినడం మంచిదని గుండె జబ్బులు వంటి రోగాలు రాకుండా మనిషికి ఔషధంగా ఉపయోగపడుతుందని డిప్యూటీ ఎంపీడీవో ఎం ఎస్ ఎన్ రెడ్డి అన్నారు. బుధవారం పెదపూడి మండలం వేంద్ర గ్రామపంచాయతీ వద్ద ఫిషరీష్ డిపార్ట్మెంట్ డిప్యూటీ ఎంపీడీవో ఎం ఎస్ ఎన్ రెడ్డి సారధ్యంలో గ్రామసభ జరిగింది. ఫిషరీష్ డిపార్ట్మెంట్ సహాయకులు మౌనిక మాట్లాడుతూ ఎవరైనా చెరువులు తవ్వుకున్న రైతులు ఆక్వా డివిజన్లో చేరితే వారికి అనేక విధాల రాయితీలు, సబ్సిడీలు ఉంటాయని అంతేకాక విద్యుత్తు కూడా అతి తక్కువ ధరకు అందించడం జరుగుతుందని చెప్పారు. అయితే వరి పంటకు అనువుగా ఉన్న వేంద్రలో ఆక్వా చెరువు డివిజన్ చేర్చవద్దని గ్రామస్తులు కోరారు. ఆచంట శివ శంకర్, ఆచంట శ్రీను, కోసూరి వెంకటే శ్వర్లు,కోసూరి సూరి బాబు, ఇంకా పలువురు రైతులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**- సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన: ఎమ్మెల్యే నల్లమిల్లి**

**తెలుగు - వెలుగు, తూ.గో జిల్లా బ్యూరో(అనపర్తి):** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బిక్కవోలు మండలం పందలపాక లో 16 ఎకరాల కాలనీలో రూ.65 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లకు తొస్సిపూడి లో 10.27 లక్షల వ్యయంతో నిర్మించే 4 సిసీ రోడ్లు కి,రూ.20 లక్షలతో నిర్వహించే మూడు సిసి రోడ్లకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.మండలంలోని కాపవరంలో 38.43 లక్షల వ్యయంతో నిర్మించిన 8 సిసి రోడ్లను ప్రారంభించి 20.60 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. బలభద్రపురంలో రూ.40 లక్షలతో నిర్మించే 4 సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.బలభద్రపురంలో 37.37 లక్షల రూపాయలతోనిర్మించిన 5 సిసి రోడ్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.పందలపాకలో రైతు సేవా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు.ఎంపిపి తేతలి సుమ, ఎన్డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాదవులం చైతన్యమైదాం

**● యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా ముఖ్య సలహాదారు తొట్ల చిన్నయ్య యాదవ్**



**కోరుట్ల ఏప్రిల్ 9:** యాదవులందరం చైతన్యమైదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా ముఖ్య సలహాదారు డుతొట్ల చిన్నయ్య యాదవ్,జిల్లా కార్యవర్గ సభ్యులు అం కం శంకర్ యాదవ్ ,లక్కం మహిపాల్ యాదవ్,గుండేల నాగేష్ యాదవ్,గుండే ల జలంధర్ యాదవ్ అన్నారు.మెట్ ప ల్లి మండలం వెంకట్రావు పేటలో యాదవ సంఘ సమావేశం నిర్వహించి సభ్యత్వ నమోదు సంఘ బలోపేతం,యాదవ హ క్కులను సాదించుకోవడం గురించి చ ర్చించారు.అనంతరం వెంకట్రావుపేట యాదవ సంఘ సభ్యులు మొత్తం సభ్య త్వం తీసుకోగ సభ్యత్వ రసీదులను అం దించిన జిల్లా ముఖ్య సలహాదారులు చి న్నయ్య యాదవ్,శంకర్ యాదవ్, మహి పాల్ యాదవ్ నాగేష్ యాదవ్ జలంధర్ యాదవ్ ఈ కార్యక్రమంలోరెబ్బాస్ శ్రీని వాస్ యాదవ్,కాయితీ పరమేష్ యాద వ్,జక్కుల నరేష్ యాదవ్,దానవేణి రా జేందర్ యాదవ్, సంఘ లక్ష్మణ్ యాద వ్,గోపినవేణి తిరుపతి యాదవ్,సంపతి రమేష్ యాదవ్ సంఘ సభ్యులు పాల్గొ న్నారు

## చలివేంద్రంలో మజ్జిగతో పాటు త్రాగు నీరు సరఫరా

**● ప్రారంభించిన డి.ఎస్.పి పార్థసారథి,మాజీ హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్**



**మరిపెడ :-ఏప్రిల్ 9:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ,పట్టణం లోని మండుతున్న ఎండలకు ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు బురహాన్ పురం మాజీ హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్, పద్మావతి దంపతుల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన డీఎస్పీ కొండం పార్థసారథి తెలిపారు. సోమవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మచ్చ సోమయ్య మెడికల్ దుకాణం ఎదుట చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు అనేక అవసరాల కు పట్టణ కేంద్రానికి వస్తుంటారు. వారి దాహార్తిని తీర్చేందుకు వాటర్ తో పాటు పాటు మజ్జిగ ను పంపిణీ చేస్తారన్నారు. ఈ వేసవి కాలం మొత్తం సుమారు రూ 10 లక్షలు అవుతుందన్నారు. ఈ రూ 10 లక్షలు మచ్చ పద్మావతి, శ్రీనివాస్ లే పెట్టుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తల్లాడ వెంకట రామారావు, మచ్చ వెంకటరామ నరసయ్య, ఉప్పల వెంకటేశ్వర్లు, సోమా కిరణ్ కుమార్, పువ్వాడ హరి ప్రసాద్, తల్లాడ సురేష్, బుద్ధా శ్రీనివాస్, కందిబండ ప్రసాద్, ఉప్పల వెంకన్న, తల్లాడ లోహిత్, గంధసిరి కృష్ణ,ఆర్యవైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అవ్వ ఆర్ధిక సాయం...!!

**● తన పింఛన్ డబ్బుల్లోంచి వెయ్యి రూపాయలు కేసిఆర్ కు ఇవ్వాలని కోరిన ముసలితల్లి..!! ● అవ్వ అభిమానం చూసి ఆనందంతో అక్కున చేర్చుకున్న మాజీయంపి, బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత..**

**కురవి :-ఏప్రిల్ 9:** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో బిఆర్ఎస్ సమావేశాన్ని ముగించుకుని బయటకు వస్తున్న మహబూబాబాద్ మాజీయంపి, బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత, డోర్నకల్ మాజీఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ లను తమకోసమే ఎదురుచూస్తున్న అవ్వ పలకరించింది. కురవి మండలం తులిస్యాతండాకు చెందిన బొడ బాజి తన పెన్షన్ డబ్బుల నుండి 1000 రూపాయలను ఏప్రిల్27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవసభ ఖర్చులకోసం ఇస్తున్నానని, కేసిఆర్ సార్ కు అందజేసి, పింఛన్ లు అందుకుంటున్న అందరి ఆశీస్సులు సార్ కే ఉన్నాయని చెప్పాలంటూ రెండు ఐదువందల రూపాయల నోట్లను మాజీయంపి కవిత చేతిలో పెట్టింది. కేసిఆర్ పై, బిఆర్ఎస్ పార్టీ పై అవ్వ అభిమానం చూసి ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయిన మాజీయంపి మాలోత్ కవిత ఆమెను ఆలింగనం చేసుకుంది.., మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అవ్వ ప్రేమకు ధన్యవాదాలు తెలిపారు. మీ..అందరి ఆశీస్సులతో, అభిమానంతో మళ్ళీ కేసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని, మూడేళ్ళ తర్వాత కారు.., సార్.., సర్కార్ రాబోతుందన్నారు . వరంగల్ రజతోత్సవసభకు కురవి జాతరకు తరలివచ్చినట్లుగా మండలం నుంచి జనం బయలుదేరి రావాలని మాజీ ఎంపీ, భారాస జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత, డోర్నకల్ మాజీఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ కోరారు..



## కబ్జాకు గురైన కంకరబోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడాలి......!

**● డి.యస్.పై - ఎల్.స్.ఓ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పాఠశాల ఎదుట స్థలాన్ని పరిశీలించి నిరసన తెలిపారు !**



**మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నడిబొడ్డున కబ్జాకు గురైన కంకరబోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడాలని బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డి.యస్.పై - ఎల్.స్.ఓ సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల స్థలాన్ని పరిశీలించి పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ లు మాట్లాడుతూ.... జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న కంకర బోర్డు పాఠశాల స్థలం 4 ఎకరాల 3 గుంటల స్థలం ఉంటే నేడు కేవలం 2 ఎకరాలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన ప్రభుత్వాధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పాఠశాల స్థలం కబ్జాకు గురవుతుంటే కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు.... గతంలో అనేకసార్లు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి, మున్సిపాలిటీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన, ఆందోళనలు చేసిన ఫలితం లేకుండా పోయిందని దిగ్భ్రాంతి చెందారు.... రోజురోజుకీ పాఠశాల భూమి మాయమైపోతుందని దీనిని ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పాఠశాలకు ప్రహరీ లేక పరీక్ష కేంద్రాన్ని తొలగించారు అని, దీని ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పాఠశాల చుట్టూ వాహనాల రాకపోకలు సాగిస్తుండటంతో, రహదారులు బంద్ చేసిన, బోర్డులు పెట్టిన,పైపులు పెట్టిన అయిన కూడా వగదారులు నిత్యం రాకపోకలు చేస్తుండటంతో విద్యార్థులు సౌండ్ పొల్యూషన్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.తక్షణమే ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు స్పందించి భూమిని కాపాడాలని, పాఠశాల చుట్టు ప్రహరీ గోడ ఏర్పాట్లు చేయాలని లేనియెడల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం, డి.యస్.పై - ఎల్.స్.ఓ , ఇతర విద్యార్థి సంఘాలను కలుపుకొని, విద్యార్థులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.యస్.పై -ఎల్.స్.ఓ జిల్లా నేతలు ప్రవీణ్, జవహర్ లాల్,రమేష్, నరేష్,చంటి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## 'దమ్ముమీదే-స్టార్ మీరే' ప్రచారం ప్రారంభించిన ఐటీసీ




**నిజామాబాద్, ఏప్రిల్ 09 :** ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా 'దమ్ముమీదే స్టార్ మీరే' అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన(టీవీసీ)ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన, శక్తివంతమైన, అద్భుతమైన రుచి, పూర్తి స్థాయి దమ్మును సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయని అన్నారు. ఈ భాగస్వామ్యంతో బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు. తర తరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం'తో వృద్ధి చెందాయని, తమ విస్తృత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు.

## జర్నలిస్ట్ శ్రీనివాస్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్

**మహబూబాబాద్:-ఏప్రిల్ 9:** మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్, టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లానాయకులు గొడుగు శ్రీనివాస్ గౌడ్ తండ్రి గొడుగు వీరయ్యగౌడ్ ఇటీవల మరణించగా., బయ్యారం మండలకేంద్రంలో వీరయ్య చిత్రపటం ఎదుట నివాళులు అర్పించి, జర్నలిస్ట్ శ్రీనివాస్ ను, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి.

## శ్రమను మించిన ఆయుధం మరొకటి లేదు: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** భారతదేశ ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని సాటి చెబుతూ సైనికులు ఈ దేశాన్ని ఏ విధంగా రక్షిస్తున్నారో విశదపరుస్తూ విద్యార్థులు ఓ రూపకాన్ని ప్రదర్శించారని కానీ దానిని చూసి చప్పట్ల వరకే పరిమితం చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండపేట నియోజకవర్గం మండల కేంద్రం రాయవరం సాయి తేజ విద్యానికేతన్ స్కూల్ చైర్మన్ సందీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 28 వ వార్షికోత్సవ వేడుకలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పినట్టుగా శ్రమను మించిన ఆయుధం మరొకటి లేదని శ్రమే నీ ఆయుధమైతే విజయం నీ వశం అవుతుందని ఆయన చెప్పారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి, ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్తి బుల్లి స్వామి రెడ్డి, సినీ నటులు గౌతంరాజు, ఇంకా పలువురు ప్రముఖులు,సత్తి దేవదాన రెడ్డి, ఎన్ డి ఏ నేతలు పాల్గొన్నారు.

# రానున్న 15నెలలలో దేవాదుల ప్రాజెక్టను పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలి

**హనుమకొండ, ఏప్రిల్ 9:** రానున్న 15నెలలలో నీటిపారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి దేవాదుల ప్రాజెక్టను పూర్తి చేసి వీలైనంత ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలని ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. బుధవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి నీటి పారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..దేవాదుల ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ అని, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7మండలాలకు సాగు నీరు అందించే ప్రాజెక్ట్.. అందుకే దేవాదుల ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత లిస్ట్ లో చేర్చడం జరిగిందన్నారు.15నెలలలో పెండింగ్ పనులన్నింటిని పూర్తి చేయాలని, ఇందుకు కలెక్టర్, సీఈ నెలకు ఒకసారి సమీక్ష నిర్వహించాలని, ప్రతీ కెనాల్ కు సంబందించిన డిస్ట్రిబ్యూటరీస్ పైన సమీక్ష నిర్వహించాలని, సమస్యలను వెంటనే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. అప్పుడే పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని, నియోజకవర్గ రైతుల పక్షాన కలెక్టర్ గారిని, సీఈ ని ప్రత్యేకంగా కోరుతున్నాన్నారు. రైతులు పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. నీటిపారుదల శాఖ అధికారులు కనీస అవగాహన లేకుండా ఉంటున్నారని, కనీసం కాలువలు ఎక్కడ



ఉన్నాయో కూడా డీఈ, ఈఈ స్థాయి అధికారులకు తెలవని పరిస్థితి నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న గండి లిఫ్ట్ -1, లిఫ్ట్-2 పనులను జులై లోగ పూర్తి చేసి సాగు నీరు అందించాలని, అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాలువ పనులు నత్త నడకన నడుస్తున్నాయని, అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాలువలో 20%వా% ప్రధానమైందని, ఏజెన్సీ పనులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని, డిపార్ట్మెంట్ కు కాంట్రాక్టర్ బయపడాల... కాంట్రాక్టర్ కు డిపార్ట్మెంట్ బయపడాల....? పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. 18ఏళ్ళు గడుస్తున్నా ఇంకా పనులు పూర్తి కాకపోవడం ఏంటి....? డిసెంబర్ లోగ అశ్వరావుపల్లి కుడి కాలువ పనులు పూర్తి కావాలన్నారు. నేను నోటీస్ చేసిన సమస్యలు కూడా అధికారులు, ఏజెన్సీలు నోటీస్ చేయకపోవడం సిగ్గు చేటని, ఆర్ఎస్ ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ పనులు వెంటనే ప్రారంభిం



చాలని, అన్ని డిస్ట్రిబ్యూటరీస్ లలో మైనర్ కెనాల్స్ లలో జంగల్ క్లియరెన్స్ చేయాలన్నారు. కెనాల్ స్ట్రెంతనింగ్ చేయాలి, రెగ్యులేటర్స్, షెటర్స్ ఏర్పాటు చేయాలని, ధర్మసాగర్ సౌత్ మెయిన్ కెనాల్ మరియు నక్కల తూము క్లియర్ చేయాలని, విటన్నంటిపై సీఈ క్రమం తప్పకుండా సమీక్ష చేయాలన్నారు. వీలైనంత ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలని, ఈ ప్రాంతం తీవ్రమైన కరువు ప్రాంతం...దేవాదుల వచ్చిన తర్వాతే భూగర్భ జలాలు పెరిగాయి. దేవాదులకు శంకుస్థాపన చేసింది నేనే కాబట్టి మళ్ళీ నేనే పూర్తి చేయాలని అనుకుంటున్ననని, అధికారులు అందరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) రోహిత్ సింగ్, నీటిపారుదల సీఈ, ఎస్సీఈలు, ఈఈలు, డీఈలు ఇతర నీటిపారుదల శాఖ అధికారులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం..

- సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం.. చారిత్రాత్మక నిర్ణయం
- సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం..
- సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి..
- సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కడియం, జిల్లా కలెక్టర్





**హనుమకొండ, ఏప్రిల్ 9 :** దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రం ఎస్సీ కాలనీ లోని సన్న బియ్యం లబ్దిదారు తాటికొండ యాదమ్మ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని, వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసును దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని, రైతులు ఈ సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని అన్నారు. సన్న రకం పండించిన వారికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్లనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తమ ఇంట్లో భోజనం చేసే అవకాశం లభించిందని సన్న బియ్యం లబ్ధిదారు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పేద ప్రజల పట్ల ఉన్న ప్రేమ వల్లనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...



**కరీంనగర్,ఏప్రిల్9:** కరీంనగర్ జ్యోతినగర్ లోని సన్న బియ్యం లబ్ధిదారులు బోనాల భారతి శంకర్ ఇంట్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని స్వయంగా ఫోన్ చేసి మాఇంటికి భోజనానికి రావాలని నన్ను ఆహ్వానించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కటౌట్ ఏర్పాటు చేసుకొని కటౌట్ ముందు కూర్చోబెట్టి నాకు భోజనం పెట్టారని నరేందర్ రెడ్డి తెలిపారు.గతంలో దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు పడ్డామని దళారులు మా ఇండ్ల చుట్టూ దొడ్డు బియ్యం కొంటామని తిరుగేవారని ఇప్పుడు ఆబాధ తప్పిందని అన్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైఖ్య అధ్యక్షురాలు పెద్దిగారి పద్మ తిరుపతి,పుల్లల దేవేంద్ర,శోభారాణి,గడ్డల కోమలత,దయ్యాల మమత తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ స్పోర్ట్స్‌లో బ్రోజ్ మెడల్ సాధించిన క్రీడాకారిని శ్రీజను సన్మానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ, ఏప్రిల్ 9:** ఇటీవల జరిగిన కేలో ఇండియా యూత్ గేమ్స్ నేషనల్, ఇంటర్నేషనల్ టోర్నమెంట్ లో ఫెన్సింగ్ స్పోర్ట్స్ లో బ్రోజ్ మెడల్ సాధించిన గొర్రె శ్రీజ నుహనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మెడల్ అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కిలో ఇండియా నేషనల్ లో బ్రోజ్ మెడల్ సాధించేందుకు కృషి చేసిన తండ్రి గొర్రె కిరణ్ ని కోచ్ సురేష్ ని అభినందించి శాలువాలతో సత్కరించి అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ మంచి గుర్తింపును ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలియజేస్తూ క్రీడాకారుని శ్రీజ మరిన్ని పథకాలు సాధించి ఉన్నతస్థాయి వెళ్లాలని శ్రీజ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫేంచింగ్ కోచ్ సురేష్, కృష్ణ , టి.ఎస్.ఏ ప్రభాకర్ రెడ్డి, సందీప్ కుమార్, జ్ఞానేంద్ర ఫౌండేషన్ పవన్ కుమార్ శర్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర ప్రీమియర్ లీగ్ సిషన్ 5 క్రికెట్ ఎడ్ల రవీందర్ గారి స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేత ఠాగూర్ కింగ్స్



**గంగాధర, మార్చి 9:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర లో నిర్వహించిన గంగాధర ప్రీమియర్ 15 రోజుల పాటు జరిగిన టోర్నమెంట్ లో 10 జట్లు పాల్గొన్నాయి ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో స్నేగ్ధన్ సూపర్ కింగ్స్,ఠాగూర్ కింగ్స్ మధ్య జరిగిన పోటీ హోరాహోరా జరిగింది దాంట్లో ప్రథమ బహుమతి ఠాగూర్ కింగ్స్ 20000 రూపాయలు రెండోవ బహుమతి 10000 స్నేగాధన్ సూపర్ కింగ్స్ బహుమతి ప్రదానం చేసిన తుడి లచ్చన్న బహుమతులు ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రభాకర్,ఆధిపల్లి అంజయ్య ఒడ్నాల రామ్ రెడ్డి, ఉప్పు ప్రశాంత్ మహేష్,ప్రదీప్,టోర్నమెంట్ ఆర్గనైజషన్ మోతె శ్రీహరి రెడ్డి. బాచి,హరీష్, కిరణ్, గంట విజయ్, కట్ల శ్రీనివాస్ గుర్రం మనోజ్, పాల్గొన్నారు.







## నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ, ఏప్రిల్ 9:** 44వ డివిజన్ బట్టుపల్లి గ్రామానికి చెందిన చరణ్ కు ఎమ్మెల్యే నాగరాజు అండగా నిలిచారు. బుధవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ బట్టుపల్లి గ్రామానికి చెందిన జక్కుల సదానందం కుమారుడు జక్కుల చరణ్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా.., ఆ విషయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురాగానే వారు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 7,00,000 ఎల్ఓసి అందించారు. మా కుమారుడు జక్కుల చరణ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 7 లక్షల రూపాయలు ఇప్పించినందుకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రవిచంద్ర సీనియర్ నాయకులు బైరి లింగమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, సమ్మెట్ట మహేందర్ గౌడ్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ, ఏప్రిల్ 9:** స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి మొదటి వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామస్తులు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో ద్విచక్రవాహనాన్ని ఢీకోట్టిన కారు..

**- వ్యక్తి మృతి... ఇద్దరికీ గాయాలు**

**- కేసు నమోదు చేసిన ఎస్ఐ తిరుపతి**



**బయ్యారం, ఏప్రిల్ 9:** బయ్యారం మండలం నామలపాడు గ్రామ సమీపంలో బుధవారం సారపాక నుండి తన గ్రామం గూడూరు వెళ్తున్న సోక్కం నాగేశ్వరరావు (43) తన ద్విచక్ర వాహనంపై భార్య సునీత కొడుకు ప్రజ్వల్ ను తీసుకొని గూడూరు వెళుతుండగా నామలపాడు గ్రామ సమీపంలో మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు వెళ్తున్న కారు అతివేగంతో నిర్లక్ష్యంతో వచ్చి నాగేశ్వరావు బైక్ నీ ఢీకొట్టడంతో తీవ్ర గాయలతో మహబూబాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య సునీత, కూమారుడు ప్రజ్వల్ ఇద్దరు కూడా తీవ్ర గాయలతో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.మృతుడి మామ చిన్న రామయ్య ఫిర్యాదు మేరకు అతివేగంతో కారు నడిపి వ్యక్తి మరణానికి కారణమైన కార్ డ్రైవర్ కారేపల్లికి చెందిన గుగ్గిల రామయ్య పై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం

**- నిందితునికి 20 సం.ల జైలు శిక్ష**



**మంథని, ఏప్రిల్ 09:** మహాముతారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన గౌరవేణి అర్జున్ s/o మల్లయ్య వయస్సు 27సం లు కులం ఎస్టి కోయ అను అతడు 2020 వ సంవత్సరంలో మండలానికి చెందిన ఒక మైనర్ యువతని అత్యాచారం చేసినందుకు గాను అతనిపై అత్యాచారం మరియు ఫోక్సో చట్టం కింద అప్పుడు అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఉన్న ఎస్సై రాజు కేసు నమోదు చేయగా అప్పుడు కాటారం డిఎస్పీగా ఉన్న ప్రస్తుత అడిషనల్ ఎస్పీ భూపాలపల్లి జిల్లా బి కిషన్ సార్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేసినారు కేసు విచారణలో నిందితుడు గౌరవనీ అర్జున్ పై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి P. నారాయణబాబు నిందితునికి 20 సంవత్సరంల జైలు శిక్ష మరియు 15,000 రూపాయలు జరిమాన విధిస్తూ తీర్పు ఇవ్వనైనది. ఇట్టికేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా కోర్టు లైసనింగ్ ఆఫీసర్ G.వెంకన్న ఏఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టుకానిస్టేబుల్ రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే నిందితుడికి శిక్ష విధించడంలో సమర్థవం తంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి గారిని CI నాగా ర్జున రావు, అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్లను, పి.పి కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు పిసిలను అభినందించినారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం: సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 9:**ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గంలో చేపట్టిన యాత్రలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ తో నియోజకవర్గంలోని ఏ బ్లాక్ బి బ్లాక్ మహిళా విభాగం అన్ని కార్పొరేషన్ల డివిజన్లో అధ్యక్షులు యువజన విభాగం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రను విజయ వంతం చేశారు

# సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో కలెక్టర్ భోజనం

**టేక్మాల్, ఏప్రిల్ 09 :** సన్న బియ్యం పేదలకు వరమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం ఆయన టేక్మాల్ మండలంలోని చంద్రు తాండ లో సన్న బియ్యం లబ్ధిదారు రామావత్ పీరియ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్న బియ్యం భోజనాన్ని లబ్ధిదారుని కుటుంబ సభ్యులు. ఇతర జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో పేదవారికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కార్డు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఆహార భద్రత కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ తో పేదవారి కళ్ళలో ఆనందాన్ని చూశానని కలెక్టర్ అన్నారు. లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య. ఎంపీడీవో విటల్. తహసిల్దార్ తులసీరామ్. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**గంగాధర, ఏప్రిల్ 9 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం ఇస్లాంపూర్ లో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట, ఉప్పరమల్యాలలో పోచమ్మ బోనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు నిలుస్తాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం ఇస్లాంపూర్ లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను సన్మానించారు.అనంతరం ఉప్పరమల్యాల లో నిర్వహించిన పోచమ్మ బోనాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.నెత్తిన బోనమెత్తి గ్రామస్తులతో కలిసి పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,ముద్దం జమున నగేష్ ,వంగ శ్రీధర్ గౌడ్, దోమకొండ మహేష్,కర్ర బాపు రెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీకొండ మధు, పెంచాల చందు, ముచ్చె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం




**సీరోల్, ఏప్రిల్ 09:** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఉమ్మడి కాంపల్లి గ్రామపంచాయతీలో సక్రాం నాయక్ తండా తునికి చెట్టు తండా పలుకుబోడు తండా బిలియా నాయక్ తండా కాంపల్లి గ్రామం లో ప్రతిజ్ఞ చేసి అనంతరం సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మరియు మూడు మండలాల ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వంను బీజేపీ హరిస్తుందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.అదేవిధంగా మన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని తెలియజేశారు .ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిక్షమయ్య అంబేద్కర్ జిల్లా అధ్యక్షు మరియుమండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ గండ్రసత్యం సీరోల్ మండల నాయకులు యూత్ నాయకులు జేరిపోతుల మహేష్ గౌడ్ ఆంగో సురేష్ రాందాసు మహేందర్ రెడ్డి వీరన్న అశోక్ బాలాజీ నాయక్ వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు మరియు గ్రామ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యమ పార్టీకి 25 ఏళ్ళు పూర్తి

**● స్వర్ణయుగం తెలంగాణా ప్రజల గుండెల్లో కేసీఆర్**





**గంగాధర, ఏప్రిల్ 9 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్లో భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీ దే రజతోత్సవ సభ సంబురాలు అంబారాన్ని అంటాలి.బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి.బిఆర్ఎస్ నాయకులతో కలసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ సుంకె రవిశంకర్మాజీ ఎమ్మెల్యే గంగాధరబిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.బుధవారం నియోజకవర్గంలోని గంగాధర మండలం మధురనగర్ శుభమస్తు పంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.నీరు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం, తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్,సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిందన్నారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ఎస్, బీఆర్ఎస్గా ఆవిర్భవించిందన్నారు.ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని,రైతులకు, బడుగు, బలహీనవర్గాలకు, దళితులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు.దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్దన్నారు.ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశానిర్దేశం చేయనున్నారని,సభకు తరలి వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలతో భాగస్వామ్యం చేసి వేలాదిగా సభకు తరలి వెళ్ళి విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల సమావేశం




**గంగాధర, ఏప్రిల్ 9 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈ రోజు గంగాధర మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్.ఏకాత్మత మానవత వాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి కొనసాగుతుందని, దేశంలో ఏ పార్టీకి లేని విధానం, సిద్ధాంతం బిజెపికే ఉన్నాయని, ఆ పార్టీ అనుసరించిన విధానాలు మార్గాలతోనే ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన నెంబర్ వన్ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున గంగాధర మండల బిజెపి క్రియాశీలక సభ్యులతో సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. ఏకాత్మత మానవతావాదం , అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని సంకీర్ణ ప్రభుత్వాలతో కలిసి అంత్యోదయ మార్గంలో నిరంతరం ముందు కొనసాగుతుందన్నారు. చిట్ట చివరి పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకత్మత మానవతావాదం ఆచరణగా , జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి యే అన్నారు. 44 ఏళ్ల కఠోర సినిమా పోరాటం త్యాగాలతో పార్టీ స్థాయికి ఎదిగిందని, ఈ స్థాయికి పార్టీని తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి (ఎన్ డి ఏ) ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు... ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదల భాస్కర్, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సుద్దాల రవీందర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకుల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బొమ్మ కంట రాజిరెడ్డి, ఒడ్నాల రాజు, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్, మండల అధికార ప్రతినిధి సరువు శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, రేగుల భార్గవ్, పెద్దపెల్లి కొమురయ్య, భయం మండల అధ్యక్షులు దెయ్యాల ప్రణయ్, ఉపాధ్యక్షులు అనిల్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నరసింహారెడ్డి, కోళ్ల శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, కట్ల శ్రీను, మహేష్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిఫా,దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్...




**కరీంనగర్,ఏప్రిల్9:** సంవేదన టు అంతర్జాతీయ రక్తదాన మహోత్సవంలో భాగంగా నిఫా , దుర్గ యూత్ అసోసియేషన్ రేకుర్తి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా నీఫా అధ్యక్షులు గోల్లెతిరుపతి, ఫౌండర్ ప్రెసిడెంట్ దుర్గా యూత్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన ఈ మెగా బ్లడ్ డొనేషన్ ప్రోగ్రామ్ కి రాష్ట్ర నిఫా అధ్యక్షులు కన్నవేణి యాదవ్ రాజు ముఖ్య అతిథిగా హాజరై రక్తదానంలో పాల్గొన్న 40 మంది యువకులను ప్రశంసించి, వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వల్ల ఆపదలు ఉన్నటువంటి వ్యక్తులను ఆదుకోవడానికి ఎంతో దోహదపడతాయన్నారు. యువత తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ రక్తదాన శిబిరంలో స్వయంగా పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి మాట్లాడుతూ నిస్వార్థంతో ఎప్పుడైతే యువత ముందుకు వచ్చి ఈ సమాజాన్ని ఆదుకోవాలని ఆలోచన చేస్తుందో అప్పుడు సమాజంఎంతో బాగుపడుతుందన్నారు. సమాజానికి చేయతనివ్వడానికి యువత ఎప్పుడు ముందుండాలన్నారు. యువత సమాజానికి చేసే సేవ ఎప్పుడు వృధా కాదని, మంచి పనులు ఎప్పుడూ కూడా యువత చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఫ్రీడమ్ ఫైటర్స్ రాజ్ గురు, భగత్ సింగ్,సుఖదేవుల యొక్క ఆనాటి స్వాతంత్ర సంగ్రామ స్ఫూర్తిని త్యాగాలను యువత గుర్తుంచుకోవాలన్నారు నీఫా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరీంనగర్ ఒకటవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా యువతకు ప్రేరణ కల్పించే అంశాలపైవిలువైనసందేశాన్ని తెలియజేశారు. ఇట్టి మెగా బ్లడ్ డొనేషన్ పాల్గొన్నక్యాంపులో పాల్గొన్న యువతకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ వెంకటేశ్వరరావు ప్రభుత్వం తరఫున అందించే సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో నిఫా, దుర్గ యూత్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రతినిధులు గోల్లే రాజశేఖర్, గొల్లె అరుణ్, దుర్గా యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్,గోల్లె ప్రవీణ్,దుర్గం శ్యామ్ బండారి వంశీ,ఎం కుమార్ ఐలయ్య, యూత్ సభ్యులు,ఎన్నైసీ వాలంటీర్లు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ బిల్లు ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము

**● బిజెపి కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ బిల్లులు రద్దు చేయాలని డిమాండ్ ● బిల్లుకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజల మద్దతుతో 13న ట్యాంక్ బండ్ పై మిలియన్ మార్చ్ - ● సైఫ్ ఉల్లా ఖాలీద్, టిపిసిసి మైనారిటీ సెల్ వైస్ చైర్మన్**






**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 09:** టిపిసి మైనారిటీ సెల్ వైస్ ఛైర్మన్ సైఫ్ ఉల్లా ఖాలీద్ ఈ నెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లుకు నిరసనగా చేపట్టనున్న మిలియన్ మార్చ్ కు సంబంధించి కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ గా నియమితులైనారు, ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రెస్ మీట్ కు విచ్చేయడం జరిగింది. అనంతరం వారు కరీంనగర్ రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులతో పాటు పలువురు మైనారిటీ నేతలతో కలిసి జిల్లా కలెక్టర్ కి వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కు వ్రాసిన వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలపై సైఫ్ ఉల్లా ఖాలీద్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పార్లమెంటులో ఆమోదించబడిన వక్ఫ్ సవరణ చట్టం 2024 ను తీవ్రంగా వ్యతిరేకిస్తూన్నాము అని,తెలంగాణ మైనారిటీ శాఖ, కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా, ప్రతిపాదిత సవరణలకు సంబంధించి అభ్యర్థనలు వినిపిస్తున్నాము ఇది తెలంగాణ మరియు భారతదేశంలోని ముస్లిం సమాజానికి విస్తృత పరిణామాలను కలిగిస్తుందని మేము నమ్ముతున్నాము. వక్ఫ్ సవరణ బిల్లు 2024 వక్ఫ్ సంస్థను బలహీనపరిచే ప్రయత్నం, ఇది వక్ఫ్ ఆస్తుల నియంత్రణ, పరిపాలన మరియు నిర్వహణలో అనవసర జోక్యాన్ని అనుమతిస్తున్నట్లుగా ఉంది, ప్రతిపాదిత సవరణలు జిల్లా కలెక్టర్లకు అధిక అధికారాలను మంజూరు చేస్తాయి, ఇది పక్షపాత నిర్ణయాలకు దారితీసే అవకాశం ఉంది మరియు వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుంది.ప్రధాన ఆందోళనలు: – వక్ఫ్ సర్వే కమీషన్ల బలహీనత: ప్రతిపాదిత సవరణలు వక్ఫ్ సర్వే కమీషన్లు, వక్ఫ్ ట్రిబ్యునల్స్ మరియు వక్ఫ్ బోర్డులను బలహీనపరిచే లక్ష్యంతో వక్ఫ్ ఆస్తులను కోల్పోయే అవకాశం ఉంది. పోలరైజేషన్ మరియు విభజన: బిల్లు ఉద్దేశం ఓటర్ల ధ్రువీకరణ, ముస్లిం సమాజంలో మరియు వివిధ వర్గాల మధ్య విభేదాలు సృష్టించడం.ప్రధాన అంశాలు1. వక్ఫ్ సవరణ బిల్లు 2024ని వ్యతిరేకించండి: కేంద్ర ప్రభుత్వం ముందు ఈ చట్టాన్ని గట్టిగా వ్యతిరేకించాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము2. వక్ఫ్ ఆస్తులను రక్షించండి: వక్ఫ్ సంస్థల హక్కులు మరియు వాటి ఆస్తులు రక్షించబడుతున్నాయని నిర్ధారించుకోండి. 3. షరియా సూత్రాలను సమర్థించండి: వక్ఫ్ సంస్థలకు సంబంధించి ఏవైనా సవరణలు లేదా నిర్ణయాలు షరియత్ సూత్రాలకు అనుగుణంగా జరిగాయని నిర్ధారించుకోండి. ఈ విషయాన్ని మీతో మరింత చర్చించి తెలంగాణలోని ముస్లిం సమాజ ప్రయోజనాలను పరిరక్షించే మార్గాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని జిల్లా కలెక్టర్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము అని అన్నారు. కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల మైనారిటీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ.. హిందూ సోదరులు మాకు అండగా ఉన్నారు, ట్రిబుల్ తలకు విషయంలో బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును హిందువులు ముస్లిం లు తీవ్రంగా వ్యతిరేకించారు,కొంతమంది దాతలు మా దేవునికోసం వక్ఫ్ బోర్డు కోసం విరాళంగా ఇచ్చిన భూములను అన్యాయంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం బలవంతంగా లాక్కోవాలని ప్రయత్నిస్తుంది. ఈ చర్యలను ఖండిస్తూ వక్ఫ్ బోర్డు కు భూములు దానంగా ఇచ్చిన వారి వారసులు తమ భూములకోసం భవిష్యత్తులో కోర్టు ను ఆశ్రయిస్తే మోడీ ఆ భూములను తిరిగి ఇస్తారా అని ప్రశ్నించారు. దానంగా ఇచ్చిన భూములపై అందరికీ హక్కు ఉంటుంది, మా భూములను వదులుకోవడానికి పోరాటాలు చేస్తాం, ఈ దేశంలో రైతులు నల్ల చట్టాలపై పోరాటం చేసి రైతులు విజయం సాధించారు, వారి స్పూర్తితో మేము ఉద్యమం చేస్తాం. బ్యాలెట్ ఓట్ పెడితే బీజేపీ ఓటమి ఖాయం, ఈ దేశ స్వాతంత్ర్యం నుండి నేటి వరకు హిందూ ముస్లిం సోదరులు ఐకమత్యంగా ఉన్నారు, కానీ నేడు ఈ మతతత్వ బీజేపీ పార్టీ వల్ల ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించాలని చూస్తున్నారు, వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారు. ఈ నెల 13 న సేవ్ వక్ఫ్ పేరుతో, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సా. 4:00 గం.కు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున మిలియన్ మార్చ్ చేపట్టబోతున్నామనీ, ఈ కార్యక్రమంలో తమకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున హిందూ ముస్లిం సిక్కు క్రిస్టియన్ మైనారిటీ వర్గాల ప్రజలు హాజరవుతారని అన్నారు, ఈ సమావేశంలో నాయకులు పెద్దపెల్లి కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. అక్బర్ అలీ, సిరిసిల్ల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు నెహాల్ అహ్మద్, లఏక్ ఖాద్రి, నాయకులు ఖాజా ఖాన్, ఎండి కలిముద్దీన్, సయ్యద్ కరీం, ఎండి ఫెరోజ్, జమాలుద్దీన్, వికార్ అహ్మద్ ఖాన్, జహంగీర్, రఫీక్, హనీఫ్ షబానా మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ షాకీర్ బషీర్ అల్తాఫ్ అహ్మద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ టిఎస్ దివాకర్ కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్

**ములుగు జిల్లా, ఏప్రిల్ 09:** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర్ జన్మదినోత్సవం సందర్భముగా ములుగు జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగ రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కలెక్టర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్న అని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి ఎండి అహ్మద్ పాషా బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కొత్తకొండ రమేష్ జిల్లా ఎస్.సి. సెల్ ఉపాధ్యక్షులు ఓరుగంటి అనిల్ రాజ్ న్యూస్ రిపోర్టర్ సృజన్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ ఇమ్మడి సాంబయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి

**● సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచండి ● సి , ఎండి బలరాం నాయక్‌కి కాంట్రాక్టు కార్మిక సంఘాల జే.ఏ.సీ విజ్ఞప్తి**



**హైదరాబాద్,ఏప్రిల్9:** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని సింగరేణి సి, ఎం.డి ఎన్ బలరాం నాయక్, కి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జె. ఎ. సి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీజేఎస్ నాయకులు మరియు ఎం. ఎల్. సి కోదండరాం మరియు కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ సహకారంతో వారి సమక్షంలో ఈరోజు హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి , ఎం. డి ఎన్ బలరాం నాయక్ ని జె. ఎ. సి ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేసి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలపై చర్చించింది. ఈ సందర్భంగా కోదండరాం మరియు జనక్ ప్రసాదులు సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు గత అనేక సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుందని అన్యాయాన్ని సరిచేయాలని వారి వేతనాలను పెంచేందుకు, వైద్య సదుపాయం సెలవులు, క్యాంటిన్,తదితర చట్టబద్ద సౌకర్యాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సి %డ% ఎం.డిని కోరారు.దీనిపై మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులు శ్రమ ఉన్నదని వారి జీతాలను పెంచడానికి సింగరేణి యాజమాన్యం కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రస్తుతం జి. ఒ ప్రకారం వేతనాన్ని చెల్లిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం నూతన జి.ఒ ఇచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామని అన్నారు. ఇ.ఎస్.ఐ అమలుకు డబ్బులు చెల్లించామని త్వరలోనే ఇఎస్ఐ సౌకర్యాన్ని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రారంభిస్తామని, క్యాంటిన్ సౌకర్యం పండగ సెలవులు తదితర చట్టపరమైన సౌకర్యాలను అమలుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోదండరాం,జనక్ ప్రసాద్ జోక్యం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఎన్టిపిసి, ఐటిసి లతో సహా అనేక ప్రభుత్వ,ప్రైవేటు రంగ పరిశ్రమలలో జి.ఒ లకు అదనంగా 3 వేల నుండి 5 వేలవరకు వేతనాలను చెల్లిస్తున్నారని, కోల్ ఇండియాలో కూడా జి. ఒ కు అదనంగా రోజుకు 724 /–లు చెల్లిస్తున్నారని కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల విషయంలో సింగరేణి సానుకూలంగా ఉన్నందున సింగరేణిలో కూడా జి. ఒ కి అదనం గా వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సి ,ఎం డి స్పందిస్తూ జి.ఒ కి అదనంగా వేతనాలు చెల్లించె విషయమై అధ్యయన చేయించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంపుదల కోసం సి ,ఎం డిని కలిసి చర్చించిన కోదండరాం మరియు జనక్ ప్రసాద్ గార్లకు మరియు సింగరేణి సిఎన్ఎ ఒడి బలరాం నాయక్ కి జేఏసీ ధన్యవాదాలు తెలియజేసింది. జేఏసీ ప్రతినిధి బృందంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూరి శంకర్, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( TUCI) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, టిజెఎస్ నాయకులు వి.బాబు, మల్లెల రామనాథం తదితరులు ఉన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి: ఎంపీడీవో రాజేశ్వరి



**రామడుగు, ఏప్రిల్ 09:** మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో రాజేశ్వరి అన్నారు.. రామడుగు మండల కేంద్రంలో ఆమె మిషన్ భగీరథ అధికారులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటి సమస్య ఉంటే గుర్తించి వెంటనే తగిన పరిష్కారం చూపాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో డి ఈ డి ఈ అజీముద్దీన్ ఏ ఈ షారోన్ ఎం పి ఓ శ్రావణ్ కుమార్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ (దిలీప్)ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ అవిర్భావ వేడుకలు...

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 09:** ఎన్ఎస్‌యూఐ 54వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ (దిలీప్) ఆధ్వర్యంలో కరీంనగర్ లోని గీతా భవన్ సర్కిల్ నుండి డిసిసి ఆఫీస్ వరకు ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాడీ మెంబర్స్ తో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిచే డీసీసీ ఆఫీస్ లో ఎన్ ఎస్ యూ ఐ జెండా ఆవిష్కరించి మరియు కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుడా చైర్మన్ ఎన్ ఎస్ యూ ఐ గురించి మాట్లాడడం జరిగింది, ప్రతి ఒక్క ఎన్ ఎస్ యు ఐ కార్యకర్త చాలా గొప్పవారుగా అవుతారని ఇప్పుడు పేరొందిన కాంగ్రెస్ అధికారులు ప్రతి ఒక్కరూ ఎన్ ఎస్ యు ఐ నుండి వచ్చిన వాళ్లని కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తని కాంగ్రెస్ పార్టీ మర్చిపోదని అందరూ బాగా కష్టపడాలని తెలుపొందారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తేజాస్, కొత్తపల్లి ఎన్ఎస్‌యూఐమండల అధ్యక్షు లు సాయి, మల్యాల మండల అధ్యక్షులు కోరేపు వెంకటేష్, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు అజయ్, కొడిమ్యాల మండల అధ్యక్షులు తాళ్ల విక్రం గౌడ్, ఎన్ఎస్ఈఐ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఒగ్గుడోలు కళాకారులు అభివృద్ధి

**మంథని, ఏప్రిల్ 09:** తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఒగ్గుడోలు కళాకారుల అభివృద్ధి సాధ్యమని మల్లికార్జున స్వామి ఒగ్గుడోలు కళాబృందం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలవేన రమేష్ పేర్కొన్నారు. మంథని మండలం నాగపల్లి గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు చొరవతో, కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో, సాంస్కృతిక పర్యాటకశాఖ, మల్లికార్జున స్వామి ఒగ్గుడోలు కళాబృందం అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారులకు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.... ఒగ్గు డోలు కళాకారుల తరపున మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని, త్వరలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శిక్షణ క్యాంపు మరలా ప్రారంభించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. శిక్షణ క్యాంపుకు భారీ ఎత్తున స్పందన వచ్చిందని, సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.



## శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్వర్యంలో ప్రమోషన్స్ ప్రోగ్రాం నిర్వహణ..

**పెద్దపల్లి:ఏప్రిల్ 09:** శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్. పెద్దపల్లి బ్రాంచ్ నందు ఎండీ ఆదేశాల మేరకు డైరెక్టర్ నాగుల కమల ఆధ్వర్యంలో ప్రమోషన్స్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. మేనేజర్ దూడం కళ్యాణి, అకౌంటెంట్స్ పర్ష శారద, ఆడెపు సంధ్య ఎంప్లాయిస్ లక్ష్మీనారాయణ, నాగరాజు, స్రవంతి,హారతి, మానస, శివం, సంధ్య, సరస్వతి, సరోజన, శృతి, ప్రేమలత, వాణి, ఎంప్లాయిస్ హాజరయ్యారు. శివ సాయి సొసైటీ మహిళలకు మంచి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తుందని ఎంప్లాయిస్ అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సొసైటీచైర్మన్‌కిఎంప్లాయిస్ అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.



# సుడిగాలి బీభత్సం నేలకొరిగిన మొక్కజొన్న అరటి పంటలు

- రైతు రెక్కల కష్టం గాలి పాలు
- ఎకరాకు కనీసం 20 వేల మేరకు నష్టం
- ఆర్థికంగా నష్టాల పాలైన అన్నదాతల ఆక్రందనలు







**టేకుమట్ల, ఏప్రిల్ 9 :** టేకుమట్ల మండలం పగిడిపల్లి గ్రామంలో రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా ఈదురుగాలి ప్రజలను పంటలను విద్యుత్తుని అతలాకుతలం చేసింది మండల పరిధిలోని పగిడిపల్లి గ్రామానికి చెందిన వీరముష్టి రవి అనే రైతు తనకు ఉన్నటువంటి నాలుగు ఎకరాల సాగు భూమిలో మొక్కజొన్న పంటలు వేశాడు ఈదురుగాలికి నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట నేల వాలింది అరుకాలం కష్టపడి పనిచేసిన మొక్కజొన్న పంట చేతికంది వచ్చే సమయంలో ఈదురు గాలి అధిక వేగంతో దూసుకు వచ్చి మొక్కజొన్న అరటి పంటలను నాశనం చేసింది అలాగే తిప్పిరెడ్డి అశోక్ రెడ్డి అనే రైతు మూడు ఎకరాల అరటి పంటలో గాలి బీభత్సానికి సగం మేరకు నేలవాలిపోయింది మరియు పెద్దంపల్లి గ్రామంలో కన్నూరి సదయ్య ఇంటిపై రేకులు లేచి గాలికి కొట్టుకుపోయాయి ఆ సమయంలో వర్ష ప్రభావం లేకపోవడంతో రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ఉండిపోయారు ఈ విపత్కర పరిస్థితులలో తాము పంటలపై పెట్టుకున్న నమ్మకం వమ్ము అయిందని తాము ఆర్థికంగా నష్టపోయి అప్పులపాలవుతున్నామని తెలియజేశారు చిన్న సన్న కారు రైతులు ఇలా ఎందరో రైతులను గాలి సుడిగాలిలా చుట్టుకొని నష్టాల బారిన పడేసినట్టు గ్రామంలోని రైతులు ఆవేదన చెందుతున్నారు తమ సమస్యను ప్రజాప్రతినిధులకు వివరిస్తామని తెలియజేశారు ఈ ఆసాంగి సీజన్లో ఎన్నో కష్టనష్టాలకు గూర్చి పండించిన పంటలు కండ్లముందే గాలి బీభత్సం నష్టాలపాలు చేస్తుంటే చేతికొచ్చిన పంటలు ఇలా కనిపిస్తుంటే కన్నీరు మున్నీరై కంటతడి పెట్టడం తప్ప మరేది లేదన్నారు ఇదివరకే సాగునీటి కొరత ఉన్న భూముల దగ్గర ఉన్నటువంటి బోరు బావుల నుండి రైతులు నీటిని అరువు తెచ్చుకుని పంటలు పండిస్తున్నామని కానీ ఇంతలోనే గాలి నష్టాలపాలు చేస్తుందని అనుకోలేదని వాపోయారు ఈ యొక్క నష్టానికి ప్రభుత్వం మాలాంటి చిన్న సన్న కారు రైతులను గుర్తించి తగిన న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు

## ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కరీంనగర్:ఏప్రిల్ 9 :** కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లా నాయకులు గొట్టే బాబు ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాతవాహన యూనివర్సిటీ దగ్గరలో గల అందుల పాఠశాల లో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే రాజకీయాలు నేర్చుకోవడానికి సమాజానికి సేవ చేయడానికి ఎన్ఎస్యుఐ గొప్ప అవకాశం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో గొప్ప నాయకులందరూ ఎన్ఎస్యుఐ,యువజన కాంగ్రెస్ నేపద్యం కలిగి ఉన్నవారే అన్నారు. తనతో పాటు ఎన్ఎస్యుఐ లో పని చేసిన ప్రతీ ఒక్కరికి ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రతినిధులు తాళ్ళపెల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, టోర్తీ అరవింద్, జక్కుల అఖిలేష్, బుర్ర రాహుల్, నాయకులు వేణు, భాను, వివేక్, ఆదిత్యా, కేశవ్, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలి



**టేకుమట్ల, ఏప్రిల్ 9 :** టేకుమట్ల మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతన నిషేధర్ రెడ్డి గ్రామ గ్రామాన బూత్ స్థాయిలో బిజెపి బలోపేతానికి క్రియాశీలక కార్యకర్తలు ముఖ్య భూమిక వహించాలని, తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈరోజు టేకుమట్ల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో జరిగిన బిజెపి సంస్థాపక వేడుకల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన క్రియాశీలక సభ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సంస్థాపక వేడుకలు ఈనెల 12వ తేదీ వరకు నిర్వహించాలని, దానిలో భాగంగా లి"ఛలోగావ్ – ఛలో బస్తి" పేరిట ప్రజలకు దగ్గరయ్యేలా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యపరచాలని రాష్ట్ర పార్టీ సూచించిందని ఆ దిశగా కార్యకర్తలు కీలకంగా పని చేయాలని కోరారు. ప్రజా సమస్యల పై ఆందోళనలు చేపడితేనే ప్రజలకు దగ్గర అవుతామని, క్షేత్రస్థాయిలో పార్టీ విజయానికి ఆ పోరాటాలు దోహదపడుతాయని కార్యకర్తలకు ఉద్బోధించారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా ఏకతాటిపై పని చేయాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా పార్టీ గుర్తిస్తుందని తేల్చి చెప్పారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కూడా ప్రతీగ్రామంలో బిజెపి పక్షాన చేపట్టాలని. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ మండల ప్రధాన కార్యదర్శిలు గుర్రపు నాగరాజ్ గౌడ్ బండారి సమ్మయ్య బిజెపి సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి దేశిని రాయమల్లు తిరుపతిరెడ్డి మండల నాయకులు నల్ల సునీత రెడ్డి శ్రీపతి రవి అంకాల స్వామి నమ్మసాని రమేష్ గుండబోయిన తిరుపతి మండల రాజిరెడ్డి బూతు అధ్యక్షులు బొడ్డు రాజేందర్ రామచందర్ రమేష్ శ్రీపతి శివ అజయ్ మూడెత్తుల కొమురయ్య కనిగంటి వెంకటేష్ రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**మంథని:ఏప్రిల్ 9 :** బుధవారం రోజున ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గ కమిటీ అధ్యక్షురాలుగా రాచర్ల తిరుమల గౌరవ అధ్యక్షురాలు రేపాల ఉమాదేవి, ఆర్థిక కార్యదర్శి ఎల్లంకి రాధిక, ప్రధాన కార్యదర్శి రావికంటి స్వరూప,ఉపాధ్యక్షులుగా ఇల్లెందుల స్వప్న, కుక్కడపు సుమతి, కుక్కడపు రాగ సంధ్య ముఖ్య సలహాదారులు కొమురవెల్లి సునీత, ఒళ్ళలా లక్ష్మి , గుండ ధనలక్ష్మి సహాయ కార్యదర్శులు ఇల్లందుల మౌనిక, రావి కంటి రాధ, చందా పుష్పలత, కేశెట్టి స్వాతి, ఇల్లెందుల లత, ఎల్లంకి లత కార్యవర్గ సభ్యులుగా కొమరవెల్లి ఉమా, కుక్కడపు కళ్యాణి, రాచర్ల సరిత, అరవ పెల్లి సదాలక్ష్మి, కొమురవెల్లి విజయ, కొమురవెల్లి కృష్ణవేణి, తోట సుజాత, నగనూరు సునీత, వల్లాల జ్యోతి,రావికంటి భూలక్ష్మి, రావికంటి అన్నపూర్ణ, కోలేటి కవిత, కొమురవెల్లి అన్నపూర్ణ, దొంతుల భార్గవి, కేశెట్టి దేవి, రావి కంటి పద్మ, ఓలాల వాణి, కేశెట్టి వెంకటలక్ష్మి, వల్లాల కవిత, రావికంటి శ్రీకళ, ఇల్లెందుల సృజన, అనంతుల ప్రీతి, నలమాసుల మనిషా, మరల మౌనిక, కుక్క డపు నవ్యలను నియమించడం జరిగింది.

## గాయపడిన పాత్రికేయుడు మహేశ్ మృతి

**భీమారం,9:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన భీమారం మండలానికి చెందిన పాత్రికేయుడు గొల్లపల్లి మహేశ్ చికిత్స పొందుతూ బుధావారం ఉదయం మృతి చెందాడు. శ్రీరామనవమి రోజు సుద్దాల రామాలయంలో న్యూస్ కవరేజ్ కి వెళ్లి వస్తుండగా చెన్నూరు– మంచిర్యాల రహదారిపై ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు పలువురు పాత్రికేయ సంఘ నాయకులు మహేష్ మృతికి సంతాపం తెలిపారు.

# స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో రాహుల్ సాంకృత్యాయన్ 132వ జయంతి



**కాప్రా, ఏప్రిల్ 9 :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 9/ 4/ 2025 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో ప్రముఖ రచయిత బహుభాషా కోవిదులు రాహుల్ సాంకృత్యాయన్ 132వ జయంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. రాహుల్ సాంకృత్యాయన్ చిత్రపటానికి సీనియర్ నాయకులు చిత్తరంజన్ దాస్, ఈసీఐఎల్ రిటైర్డ్ ఆఫీసర్ ఏం భాస్కర్ రావులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ రాహుల్ సాంకృత్యాయన్ నిరంతర అన్వేషిగాను, దేశ విదేశాలు తిరిగి చారిత్రక విషయాలు సేకరించి గ్రంథస్తం చేశారని చెప్పారు. ఎం భాస్కర్ రావు మాట్లాడుతూ రాహుల్ సాంకృత్యాయన్ దాదాపు 24 భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉన్నారని అన్నారు. అనేక భాషా సమస్యలను పరిష్కరించి దానిలోని విషయాలను అందరికీ అర్థమయ్యే భాషలో విశదీకరించాలని చెప్పారు. అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ రాహుల్ సాంకృత్యాయన్ అనేక కష్టాలను అనుభవించి, వివిధ ప్రదేశాలను సందర్శించి అనేక పుస్తకాలు రాశారని చెప్పారు. ముఖ్యంగా చారిత్రిక అంశాలను ఆనాడు లభించిన ఆధారాలకు అనుగుణంగా చారిత్రాత్మకమైనటువంటి రచనలు చేశారని చెప్పారు. ముఖ్యంగా అతి ప్రామాణికంగా ఉన్న "వోల్గాసే గంగ" పుస్తకం బహుళ ప్రచారం అయిందని చెప్పారు. ఆయన జయయౌదేయ, సింహాసేనాపతి, మధుర స్వప్నం, లోకసంచారి లాంటి అనేక రచనలు చేశారని చెప్పారు. రష్యా ప్రభుత్వం ఆయనను చారిత్రక అంశాలపై పరిశోధన కొరకు వినియోగించుకున్నారని చెప్పారు. కృష్ణమాచారి, జి శివరామకృష్ణ, రుక్కయ్య, దుర్గా చారి తదితరులు ప్రసంగించారు. అనంతరం సభ్యులందరూ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, దుర్గా చారి, చిత్తరంజన్ దాస్, ఎం భాస్కరరావు, రుక్కయ్య, కృష్ణమాచారి, గౌసియా, గొడుగు యాదగిరిరావు, జి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి చర్చల కోసం మేము సిద్ధంగా ఉన్నాం

- శాంతి చర్చల కోసం అనుకూల వాతావరణం ఏర్పరచడం తప్పనిసరి
- భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఉత్తర - పశ్చిమ సబ్ జోనల్ బ్యూరో

**హైదరాబాద్ ఏప్రిల్ 9 :** శాంతి చర్చలు అనేవి సిసి/ఎస్‌జడ్‌సి పరిధిలోని విషయం. ఈ కమిటీలు మీడియాలో వస్తున్న సమాచారాన్ని చూసుకోవడం మరియు వెంటనే ప్రతిస్పందించడంలో అనేక టెక్నికల్ అడ్డంకులు ఉన్నాయి. రక్షణ కారణాల వలన మా ఉన్నత స్థాయి కమిటీల వైపు నుండి వెంటనే ప్రతిస్పందన ఇవ్వలేని స్థితి ఏర్పడింది. మా సీసీ ఇచ్చిన శాంతి చర్చల పిలుపును ముందుకు తీసుకెళ్లే క్రమంలో భాగంగానే ఈ ప్రకటనను చూడాలి. ఈ స్టేట్మెంట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం బస్తర్‌లో జరుగుతున్న హత్యాకాండను వెంటనే నిలిపివేయడానికే. మా కేంద్ర కమిటీ వైపు నుండి ఇటీవలే శాంతి చర్చల గురించి ఒక స్టేట్మెంట్ విడుదల అయింది. ఆ ప్రకటనలో కూడా శాంతి చర్చల కోసం అనుకూల వాతావరణాన్ని ఏర్పరచాలనే విషయాన్నే చెప్పడం జరిగింది. ఛత్తీస్గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ గారు దీనిపై స్పందించారు. మా కేంద్ర కమిటీ కోరిన 'అనుకూల వాతావరణం' డిమాండ్‌ను ఆయన నిరాకరించారు. అయితే అనుకూల వాతావరణం లేకుండా శాంతి చర్చలు సాధ్యం కాబోవు, ఇది అందరికీ తెలిసిన విషయమే. దీని ఉద్దేశం ఏమంటే ప్రభుత్వం ఇప్పటికీ ఏ వైఖరినైతే అవలంబిస్తుందో దానినే కొనసాగించాలనుకుంటోంది. దీనిని వ్యతిరేకించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న లొంగుబాటు విధానమే సమస్యకు పూర్తి పరిష్కారం అని చెప్పడాన్ని కూడా వ్యతిరేకించాలి.శాంతి చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి సంబంధించి నిర్ణయం తీసుకోవడానికి మేము కొందరు నాయకత్వ కామ్రేడ్స్‌తో కలవాలి, స్థానిక నాయకత్వం యొక్క అభిప్రాయాలను కూడా తీసుకోవడం తప్పనిసరి. నిరంతరాయంగా కొనసాగుతున్న పోలీసు ఆపరేషన్ల మధ్య ఇదంతా సాధ్యం కాబోదు. అనుకూల వాతావరణం కోసం కగార్ ఆపరేషన్‌ను నిలిపివేయాలి. ఈ పరిస్థితిని తప్పించుకోవడానికి యువతీ–యువకులు పారిపోవా ల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకుం టూ సరైన పరిష్కారం దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. దేశంలోని ప్రజాస్వామికవాదులు, మేధావులు, మానవ హక్కుల సంఘాలు, సామాజిక సంఘాలు మరియు కార్యకర్తలు, ప్రజాపక్ష జర్నలిస్టులు అందరికీ శాంతి చర్చల కోసం అనుకూల వాతావరణం ఏర్పర్చాలనే మా డిమాండ్‌కు మద్దతు ఇవ్వడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి చొరవ చేయాలని ప్రభుత్వం మరియు మావోయిస్టుల మధ్య శాంతి చర్చల కోసం ఏర్పడిన కమిటీ సహచరులకు కూడా మేము విజ్ఞప్తి చేస్తున్నాము. బస్తర్ నుండి నాయకత్వం ఇతర రాష్ట్రాలకు పారిపోయారనే ప్రచారం సరైనది కాదు. నాయకత్వం తమ బాధ్యతల రీత్యా రావడం పోవడం మరియు ఉద్యమ అవసరాల నేపథ్యంలో బదిలీలు అనేవి సాధారణ ప్రక్రియ. బాధ్యతలను వదిలిపెట్టి ఎవరూ పారిపోలేదు. ఈ ప్రచారం మానసిక యుద్ధంలో భాగం. ఒకవేళ ఆ విధంగా




పారిపోయారనే ప్రచారమే నిజమైతే మా ఎస్.జెడ్.సి సభ్యురాలు కామ్రేడ్ రేణుక అలియాస్ చైతేకు మద్దతు అందించే వందలాది మంది ఉండగా ఉన్నప్పటికీ అనారోగ్యం తీవ్రంగా ఉన్న స్థితిలో కూడా తన బాధ్యతలను వదిలి పెట్టలేదు, ప్రజల కోసం తన ప్రాణాలు అర్పించింది.ఈ మారణకాండను సమర్థించుకోవడానికి మేము అభివృద్ధి వ్యతిరేకులమని కుట్రపూరితంగా ప్రచారం చేస్తున్నారు. మేము స్కూలు, హాస్పిటల్స్, అంగన్వాడి, రేషన్ దుకాణాలు, తాగునీరు, కరెంటు వంటి వాటిని ఎప్పుడూ వ్యతిరేకించలేదు. వాటిని సరైన విధంగా నడపాలని డిమాండ్ చేశాము. ఉద్యోగులకూ, సిబ్బందికీ అనేకసార్లు విజ్ఞప్తులు కూడా చేశాము. ప్రత్యక్షంగా వారిని కలిసి కూడా మాట్లాడాము, ఇప్పటికీ మాట్లాడుతున్నాము. ప్రజలకు ఆరోగ్యం, విద్య, తాగునీరు వంటి సదుపాయాలను అందించడానికి, పోషకాహార లోపం సమస్యను పరిష్కరించడానికి వీలైనంతగా ప్రజలపై ఆధారపడి మా వైపు నుంచి కూడా కృషి చేశాము. దీని గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలుసు. దీని గురించిన అనేక తార్కాణాలు గ్రామాలలో చూడవచ్చు. తప్పుడు అంచనాలు లేదా తొందరపాటుతనం వలన మా వైపు నుంచి ఒకటి రెండు విషయాలలో తప్పులు జరిగాయి. వీటి పై మేము క్షమాపణ కూడా కోరడం జరిగింది. ఆదివాసులను వారి జల్–జంగల్–జమీన్ నుండి బేదఖలు చేసే, పర్యావరణానికి




నష్టం కలిగించే ప్రాజెక్టులను మేము వ్యతిరేకించాము. **అనుకూల వాతావరణం గురించి పార్టీ, పి. ఎల్. జి. ఏ శ్రేణులకు విజ్ఞప్తి:** ఉత్తర – పశ్చిమ సబ్ జోన్ పార్టీ కమిటీలు, కమాండ్లు, కమాండర్లకు శాంతి చర్చల కోసం అనుకూల వాతావరణం ఏర్పరిచే దిశలో మన కార్యక్రమాలు ఉండేలా చూడాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అయితే మరొక విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఏమిటంటే ప్రభుత్వం ఇప్పటివరకు మన డిమాండ్‌ను అంగీకరించలేదు. అందువలన అన్ని నియమాలను మరియు జాగ్రత్తలను అప్రమత్తంగా పాటించండి. దాడులకు గురికాకండి. కగార్ మీడియా లేవనెత్తే ప్రచారం మరియు పోలీసు అధికారుల ప్రకటనల ప్రభావానికి లోను కాకూడదు. ప్రభుత్వం వైపు నుంచి పాజిటివ్ సంకేతాలు అందగానే పూర్తి యుద్ధ విరామం అమలులోకి వస్తుంది. ప్రభుత్వ వైఖరిపై ఆధారపడి మనం మరిం త స్పష్టతతో నిర్ణయం తీసుకుంటాం, ప్రకటన కూడా విడుదల చేయడం జరుగుతుంది. పోలీసు జవాన్లకు మా విజ్ఞప్తి ఏమిటంటే మా పార్టీ పోలీసు జవాన్లను ఎప్పుడూ కూడా శత్రువులుగా చూడదు. దీని గురించి మేము అనేకసార్లు కరపత్రాలు, పోస్టర్ల ద్వారా విజ్ఞప్తులు కూడా చేశాము. మీరు అర్థం చేసుకోవాల్సింది ఏమంటే మనం పరస్పరం పోరాడే స్థితిని సృష్టించారు. శాంతి చర్చల కోసం మేము చేస్తున్న ఈ కృషికి మద్దతు అందించండి. ప్రజలు, మా కేడర్లు మనవాళ్లే. వారిపై తూటాలు పేల్చకండి.

– రూపేష్ అధికార ప్రతినిధి ఉత్తర పశ్చిమ సబ్ జోనల్ బ్యూరోభారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# వడ్డీలు..పన్నుల్లో హేతుబద్దత ఉండాలి !



ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్దంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగుతున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమననించాల్సి ఉంది.ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకో గలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో




ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు. చికెన్, మటన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా ఆక్వా సామాన్యులకు అందుబాటు లోకి లేదు. దానిని ప్రజల చెంతకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. ప్రజలకు మనదేశంలో లభిస్తున్న ఆహార ఉత్పత్తులు సరసమైన ధరలకు చేరాలి. ప్రధానంగా రొయ్యలను ఇంటింటికీ చేరుకునేలా చేయాలి. 140 కోట్ల జనాభా ఉన్న మనదేశంలో మాంసాహారులు కూడా ఎక్కువే. అమెరికా సుంకాలకు భయపడి కూర్చోకుండా ఆక్వాను ప్రజలకు అందించేలా ప్రణాళికలు చేయాలి. ఇకపోతే ట్రంపం సుంకాలను విమర్శిస్తున్న మనం ..మనవద్ద మోడీ సుంకాలను పట్టించుకోవడం లేదు. దేశం ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే జిఎస్టీ వడ్డింపులు భారీగా తగ్గాలి. ఉచిత పథకాలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టాలి. తాయిలాలను పక్కన పెట్టాలి. కిలో రూపాయికే బియ్యం పథకానికి పాతరేయాలి. వడ్డీరేట్లు మరింతగా తగ్గాలి. విద్యార్థులు తీసుకునే విద్యారుణాలపై వడ్డీ నామమాత్రంగా ఉండేలా చూడాలి. ఇలా ఆలోచన చేసినప్పుడే, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. సంపాదించింది తిండికి కూడా సరిపోకపోతే దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని పాలకులు, వారికి సలహాలు ఇస్తున్న మేధావులు గుర్తించాలి.

## ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం

- ట్రంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి
- ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్



**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గకపోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై 34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచుతామని ఘాటు-గా బదులిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయోజనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.వియత్నాంపై 46 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆయా దేశాలు అమెరికాపై చాలా ఎక్కువ సుంకాలను విధిస్తున్నాయని, వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. యూఎస్-చైనా టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశం ఉన్నది. అమెరికా విధించిన కొత్తగా ప్రకటించిన సుంకాలపై చైనా సైతం ఎంత మేర సుంకాలు విధిస్తుందో చూడాల్సిందే. టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ టారిఫ్ వార్ కారణంగా ఇతర దేశాలపై సైతం భారీ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలిన విషయం తెలిసిందే. తాజాగా సుంకాల ప్రకటనతో మార్కెట్లు ఎలా గట్టెటెక్కుతాయో వేచి చూడాల్సిందే.

## దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచాలి

- ప్రతీకార సుంకాలను అవకాశంగా తీసుకోవాలి
- దేశీయంగా వాడకం పెంచేలా చర్యలు చేపట్టాలి

**ఏలూరు,ఏప్రిల్9:** మన దేశ ఆక్వా ఎగుమతులపై అమెరికా 26 శాతం సుంకం విధించడంతో రొయ్యల సాగు రైతులు బేజారవుతున్న వేళ,చంద్రబాబు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రొయ్యలను దేశంలోని మార్కెట్లకు ఎగుమతి చేసి, నష్టాలను పూడ్చుకునేలా ఆక్వా రైతులకు తోడ్పాటు ఇవ్వాలి. దీంతో మాంసం ప్రియులకు రొయ్యలు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. ఈ సంక్షోభాన్ని వ్యాపార అవసరంగా మార్చుకోగలిగితే మంచిది. ట్రంప్ టారిఫ్‌లతో మన ఆక్వా రంగం కుదేలవుతున్న వేళ దేశీయంగా మార్కెట్‌ను పెంచితే మంచిది. దేశంలో 60శాతం మంది మాంసం ప్రియులకు రొయ్యలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భరోసా ధర కల్పించి రైతులకు ఊరట కల్పించేలా చర్యలు తీసుకోవాలి.సవాలక్ష సమస్యతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు అమెరికా విధించిన 26 శాతం సుంకం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే ఆక్వా రైతులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి, రెండు రోజుల్లో స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా క్రాప్‌హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. అయితేఇం÷-దుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. వంద కౌంట్‌ను రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతి వ్యాపారులకు చంద్రబాబు సూచించారు. అయితే, ఈ ధర తమకు గిట్టుబాటు- కాదని రైతులు అంటున్నారు. మిర్చి రైతుల పరిస్థితి మాదిరిగానే తమ పరిస్థితీ మారనుందని, భవిష్యత్తులో ఈ ధర పెరగకపోగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, విద్యుత్ కోతలను అధిగమించి రైతులు ఈ ఏడాది రొయ్యలను సాగు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది. 30 కౌంట్‌కు రూ.610 చొప్పున అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడింది. అదే సమయంలో 100 కౌంట్ ధర రూ.260 నుంచి రూ.270 వరకూ పలికింది. దీంతో, వేసవిలో కూడా లాభాల పంట పండిస్తుందనే ఆశతో మార్చిలో రైతులు ఉత్సాహంగా సాగు ప్రారంభించారు. అయితే, అమెరికా ప్రతీకార సుంకం ప్రభావం ఆక్వా రంగంపై తీవ్రంగా పడింది. రొయ్యల ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. 100 కౌంట్ రూ.200కు పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధరపై రైతులు పెదవి విరుస్తున్నారు. కౌంట్ ఒక్కంటికీ రూ.20 నష్టం ప్రస్తుతం వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద రైతుల వద్ద రూ.10 వ్యత్యాసంలో ఆ ధరకు కొనుగోలు చేస్తున్నారు, చిన్న రైతులను దళారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు రూ.20 నుంచి రూ.30 వరకూ కోత విధిస్తున్నారు. చెరువు నుంచి పట్టిన తర్వాత నిల్వ చేసుకునే అవకాశాలు లేకపోవడంతో తెగనమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా వైఖరిలో మార్పులేకపోతే భవిష్యత్తులో ధర మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 50 కౌంట్ రూ.320కు మించడంలేదు. 80 కౌంట్ రూ.240 మాత్రమే ఉంది. అత్యధిక మంది రైతుల వద్ద 100 కౌంట్ పంట ఉంది. ఎకరా విస్తీర్ణంలో రొయ్యల సాగుకు రూ.90 వేల నుంచి రూ.1.25 లక్షలకు వరకూ పెట్టుబడి అవుతోంది. ఎకరాకు 3 నుంచి 4 టన్నుల దిగుబడి వస్తుంది. పంట బాగా ఉంటే ఒక్కోసారి 5 టన్నుల వరకూ కూడా వచ్చే అవకాశం ఉంది. .ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ధరకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకూ నష్టం వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1.10 లక్షలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 80 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది.

## అప్పుడు ఆ ఉగ్రవాదులిద్దరూ 231 సార్లు మాట్లాడుకున్నారట..!

ముంబైలో 26/11 ఉగ్రదాడుల కుట్రదారుడు తహవూర్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడిని ప్రత్యేక విమానంలో భారత్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఐఏ రాబట్టిన కీలక విషయాలను ఓ జాతీయ మీడియా సంస్థ వెల్లడించింది. 2008 ముంబై ఉగ్రదాడికి ముందు రాణాతో పాకిస్థాన్-అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీ టచ్‌లో ఉండేవాడని ఎన్‌ఐఏ తెలిపినట్లు ఆ మీడియా పేర్కొంది.26/11 దాడికి ముందు ఎనిమిది సార్లు హెడ్లీ భారత్‌కు వచ్చాడని, ఆ సమయంలో 231 సార్లు అతను రాణాతో సంప్రదింపులు జరిపాడని ఆ మీడియా సంస్థ తన కథనంలో తెలిపింది. దాడులకు ముందు 2006 సెప్టెంబర్ 14న హెడ్లీ తొలిసారి భారత్‌కు వచ్చి రెక్కీ నిర్వహించాడని.. అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడాడని పేర్కొంది. హెడ్లీ భారత్‌కు వచ్చినప్పుడల్లా.. రాణాతో ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, ఇంకోసారి 66 సార్లు.. ఇలా చాలాసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహకరించాడో ఎన్‌ఐఏ పత్రాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని వెల్లడించింది.ఇదిలావుంటే ముంబై దాడుల మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీతో రాణాకు అంతకుముందే పరిచయముంది. దాదాపు 15 ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో రాణాకు హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబైలో ఉగ్రవాదుల దాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉంది. ప్రస్తుతం రాణాకు అమెరికాలో చట్టపరమైన అవకాశాలన్నీ చేజారాయి. దాంతో అతడిని భారత్‌కు అప్పగించారు. ప్రస్తుతం అతడిని తీసుకుని భారతీయ అధికారుల బృందం ప్రత్యేక విమానంలో ఇండియాకు తిరుగుపయనమైనట్లు తెలుస్తోంది. ఈ రాత్రికి లేదంటే రేపు తెల్లవారుజామున ఆ విమానం భారత్‌కు చేరుకోనున్నట్లు సమాచారం.





# సొంత గడ్డపై పంజాబ్ కింగ్స్ విజయం

ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 18 పరుగుల తేడాతో పంజాబ్ విజయం సాధించింది. సొంతగడ్డపై పంజాబ్ కింగ్స్ సత్తా చాటింది. 220 పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్ ఆరంభించిన చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 201 పరుగులకే పరిమితమైంది. డేవాన్ కాన్వే(69 రిటైర్డ్ అవుట్), శివమ్ దూబె 42, రచిన్ రవీంద్ర 36, ధోనీ 27 పరుగులు బాదాడు. పంజాబ్ బౌలర్లలో ఫెర్గూసన్ 2, మ్యాక్స్‌వెల్, ఠాకూర్ చెరో ఒక వికెట్ తీశారు. అంతకుముందు, టాస్? గెలిచి పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల కోల్పోయి 219 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (103బీ 42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకంతో విధ్వంసం సృష్టించాడు. మెరుపు షాట్లతో చెలరేగి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ శశాంక్ సింగ్ (52లిబీ 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ బాదాడు. ఎనిమిదో స్థానంలో వచ్చిన మార్కో యాన్సెస్ (34లిబీ 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపు షాట్లతో చెన్నై బౌలర్లపై విరుచుకు పడ్డాడు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ డకౌట్ కాగా.. తర్వాత వచ్చిన శ్రేయస్ అయ్యర్ (9), స్టొయినిస్ (4), నేహల్ వధేరా (9), మ్యాక్స్‌వెల్ (1) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, అశ్విన్ 2, నూర్ అహ్మద్, ముకేశ్ చౌదరి చెరో వికెట్ తీశారు.

# ప్రియాంశ్ ఆర్య విధ్వంసం

ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంశ్ ఆర్య ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు. నాలుగో మ్యాచ్‌లోనూ సెంచరీ బాదేసి అందరినీ ఆకట్టుకున్నాడు. మతీశా పథిరాన, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా వంటి బౌలింగ్‌లో సిక్స్‌ల వర్షం కురిపించాడు.కేవలం 39 బంతుల్లోనే తన తొలి ఐపీఎల్ సెంచరీని ప్రియాంశ్ అందుకున్నాడు. ఓవరాల్‌గా 42 బంతులు ఎదుర్కొన్న ఢిల్లీ క్రికెటర్, 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆర్య పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన నాలుగో ఆటగాడిగా ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ రికార్డును ఆర్య సమం చేశాడు. హెడ్ కూడా ఐపీఎల్ 2024లో ఆర్సీబీపై కేవలం 39 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో క్రిస్ గేల్(30 బంతులు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో యూసఫ్ పఠాన్(37), మిల్లర్(38) ఉన్నారు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు.



ఇప్పటివరకు ఈ రికార్డు షాన్ మార్ష్(58) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో మార్ష్ రికార్డును ఆర్య బ్రేక్ చేశాడు. మరోవైపు, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా ఆర్య రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జై సూర్య పేరిట ఉండేది. జై సూర్య ముంబయి ఇండియన్స్ తరపున సీఎస్‌కేపై 40 బంతుల్లో సెంచరీ చేశాడు. తాజా మ్యాచ్‌తో జైసూర్యను ఆర్య అధిగమించాడు 2001 జనవరిలో ఢిల్లీలో జన్మించాడు ప్రియాన్ష్ ఆర్య. అతడి తల్లిదండ్రులు పవన్ ఆర్య, రాధా బాల ఇద్దరూ ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులగా పనిచేస్తున్నారు. నగరంలోని అశోక్ విహార్‌లో పెరిగిన ప్రియాన్ష్‌కు చిన్నతనం నుంచే క్రికెట్‌పై ఆసక్తి ఉంది. ప్రియాన్ష్‌కు అతడి తల్లిదండ్రులు సైతం మద్దతు ఇచ్చారు. దీంతో క్రికెట్‌తో పాటు అతడు చదువులోనూ రాణించాడు.

# మ్యాక్స్ వెల్‌కు జరిమానా..



పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝుళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ దేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళి ప్రకారం ఆర్టికల్ 2.2లో క్రికెటర్ పరికరాలు, బట్టలు, గ్రౌండ్ ఎక్విప్మెంట్ ఇతర వస్తువులను అగౌరవ పరచడం నేరం. అందుకు తగినశిక్ష ఉంటుంది. అలాగే ఇదే అర్టికల్ కింద వికెట్లను తన్నడం, లేదా నిర్లక్ష్య పూరితంగా ప్రవర్తించడం, అలాగే అడ్వర్టైజింగ్ బోర్డులు, బౌండరీ ఫెన్సులు, డ్రెస్సింగ్ రూం డోర్లు, అద్దాలు, కిటికీలు, ఇతర వస్తువులపై ప్రతాపం చూపించడం నిషిద్ధం. మ్యాక్స్ వెల్ తాజాగా ఇలాంటి పనికి పాల్పడినందుకుగాను ఐపీఎల్ యాజమాన్యం శిక్ష విధించినట్లు తెలుస్తోంది. ఇక ఈ సీజన్ లో పంజాబ్ తరపున ఆడతున్న మ్యాక్స్ వెల్ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ఆడిన మ్యాక్సీ.. కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్ గుజరాత్ టైటాన్స్ పై డకౌట్ అయిన మ్యాక్సీ.. లక్నో సూపర్ జెయింట్స్ పై బ్యాటింగ్ చేయలేదు. ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ పై 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ఇక తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్ లో కేవలం ఒక్క పరుగుకే ఆలౌటై, నిరాశపర్చాడు. అయితే స్పిన్నర్ గా మాత్రం ఫర్వలేదనిపిస్తున్నాడు. గుజరాత్ , లక్నో, చెన్నై ఒక్కో వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశాడు. రాజస్థాన్ పై మాత్రం వికెట్లేమీ రాలేదు. ఓవరాల్ విధ్వంసక ప్లేయర్ గా పేరున్న తన నుంచి భారీ ఇన్నింగ్స్ ను పంజాబ్ యాజమాన్యం ఆశిస్తోంది.

# రిటైర్మెంట్‌పై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలి

**• ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ**



ఆటగాళ్ల వయసు, రిటైర్మెంట్ పై ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. పెద్ద ఫాలోయింగ్, ఫ్యాన్ బేస్ ఉందని, పరుగులు చేయకున్నా జట్టులో కొనసాగడం కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. ఇటీవల కొంతమంది ప్లేయర్లు వయసు మీరినా రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా టెస్టుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా వరుసగా విఫలం అవుతున్నప్పటికీ, రిటైర్మెంట్ ప్రకటించడం లేదు. జట్టుకు భారంగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐపీఎల్లో 43 ఏళ్ల వయసులో కూడా రిటైర్మెంట్ ప్రకటించకుండా ఆడుతున్న మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తొమ్మిదో నెంబర్లో బ్యాటింగ్ కు దిగి ఇటీవల తీవ్రంగా విమర్శల పాలయ్యాడు. అలాగే గెలవడం కోసం కాకుండా, చివర్లో కొన్ని బౌండరీలు బాదీ, జట్టులో చోటు కోసం ప్రయత్నిస్తున్నాడనే చర్చ జరుగుతోంది. అలాగే రోహిత్ శర్మ వరుసగా విఫలం అవుతుండటపై కూడా విమర్శలు వస్తున్నాయి. ముంబై ఇండియన్స్ కు సరైన ఆరంభాలు రాకపోవడానికి కారణం రోహితేనని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఐపీఎల్ లాంటి టోర్నీల్లో రిటైర్మెంట్ ప్రకటన ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టమని, ఫ్రాంచైజీకి ఇబ్బంది లేనంతకాలం వాళ్లు కొనసాగవచ్చునని పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్ అనేది ప్రైవేట్ ఆటని, అందులో ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టయిష్టాలే కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ విషయానికి వస్తే మాత్రం ఈ తేడా వేరుగా ఉంటుందని తెలిపాడు. దేశం ముఖ్యమని, తాను అందుకే జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించి, ఐపీఎల్ లాంటి లీగ్ ల్లో ఆడుతున్నాని పేర్కొన్నాడు. జాతీయ జట్టులో కొనసాగడంపై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలని మొయిన్ అలీ సూచించాడు. ఆటకు తగినట్లుగా తమ శరీరం సహకరించనప్పుడు వైదొలగడం మేలని వ్యాఖ్యానించాడు. ఎందుకంటే వ్యక్తిగత విషయాల కంటే దేశమే ప్రధానమని, తమ కంటె మెరుగ్గా ఆడుతున్న ఆటగాళ్ల కోసం వైదొలగాలని సూచించాడు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నప్పుడు, ఫ్యాన్ బేస్ లాంటి విషయాల కంటే ఆటతీరునే ప్రమాణికంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. దేశం కోసం ఆలోచించేటప్పుడు స్వార్థ పూరితంగా కాకుండా వాస్తవిక ధోరణితో, సానుకూల దృక్పథంతో ఆలోచించాలని పేర్కొన్నాడు. ప్రస్తుతం మొయిన్ అలీ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అటు స్పిన్నర్ గాను, ఇటు లెఫ్టాండర్ బ్యాటర్ గాను తను బరిలోకి దిగగలడు. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ తదితర జట్లకు తన ప్రాతినిధ్యం వహించాడు.



# సోషల్ మీడియాలో ఆర్సీబీకే ఎక్కువ క్రేజ్

ఐపీఎల్ లో బడా జట్లు అనగానే టక్కున గుర్తొచ్చే పేర్లు చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ నాలుగు జట్లలో టైటిల్స్ పరంగా చూస్తే.. సీఎస్కే (5), ముంబయి (5), కేకేఆర్ (3) ముందు వరుసలో ఉన్నాయి. ఒక్క టైటిల్ కూడా సాధించకపోయినా క్రేజ్ పరంగా ఈ మూడు జట్లతో సమానంగా ఉంది ఆర్సీబీ. అదీ బెంగళూరు జట్టు ఘనత. వాస్తవంగా చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆర్సీబీకే ఎక్కువ క్రేజ్ కనిపిస్తుంటుంది. ఇటీవలే ఇన్ స్టాలోనూ అత్యధిక ఫాలోవర్స్ ఉన్న జట్టుగానూ అవతరించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 17.8 మిలియన్ మంది ఫాలోవర్స్ ను సంపాదించుకుంది.అయితే తాజాగా ఆర్సీబీ మరో ఘనత కూడా సాధించింది. ఐపీఎల్ 2025లో జియో హాట్ స్టార్‌లో ఆర్సీబీ ఆడిన మ్యాచులకే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఓపెనింగ్ మ్యాచ్ ఆర్సీబీ వర్సెస్ కేకేఆర్ మ్యాచ్ 41.7 కోట్లతో అత్యధిక వ్యూస్ అందుకున్న మ్యాచుగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో ఆర్సీబీ వర్సెస్ సీఎస్కే 37.4 కోట్లు, ఆర్సీబీ వర్సెస్ ఎంఐ 34.7 కోట్లు వ్యూస్ దక్కించుకున్నాయి. అంటే ఈ మూడు మ్యాచుల్లోనూ ఆర్సీబీనే ఉండటం విశేషం. ప్రస్తుతం ఈ సీజన్ లో ఈ నాలుగు జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరే (ఆర్సీబీ) మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో 6 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ఆడిన ఐదింటిలో నాలుగింటిలో ఓడిపోయి 2 పాయింట్లతో 9వ స్థానంలో, ముంబయి ఇండియన్స్ (ఎంఐ) ఆడిన ఐదింటిలో నాలుగింటిలో ఓడిపోయి 2 పాయింట్లతో 8వ స్థానంలో, కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఆడిన ఐదింటిలో మూడింటిలో ఓడిపోయి 4 పాయింట్లతో 6వ స్థానంలో నిలిచాయి.

# ఇంకా మా అసలు సిసలు ఆట ఆడలేదు

**• పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్**

ఇంకా తమ అసలు సిసలు ఆట ఆడలేదని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 18 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. ముందుగా విధ్వంసకర బ్యాటింగ్‌తో 219 పరుగుల భారీ స్కోర్ చేసిన పంజాబ్.. అనంతరం కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను 201 పరుగులకే పరిమితం చేసింది. పంజాబ్ కింగ్స్ యువ ఓపెన్ ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103) విధ్వంసకర సెంచరీతో పంజాబ్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన శ్రేయస్ అయ్యర్.. ఇది తమ బ్యాటింగ్ టెంప్లెట్ అని, వేదిక ఏదైనా.. పిచ్ మరేదైనా తమ అప్రోచ్‌లో తేడా ఉండదన్నాడు.'ఇది మా బ్యాటింగ్ టెంప్లెట్. గ్రౌండ్ ఏదైనా.. మా ఆట తీరు ఇలానే ఉంటుంది. మా జట్టులో పవర్ హిట్టర్స్ ఉన్నారు. ప్రియాన్ష్ ఆర్య ఆడిన తీరు చూడ ముచ్చటగా ఉంది. ఇది ఏ మాత్రం వరల్డ్ టైప్ ఆఫ్ ఇన్నింగ్స్ కాదు. గత మ్యాచ్ వైఫల్యం అనంతరం నేను అతనితో మాట్లాడాను. జోఫ్రా ఆర్చర్‌ను ఎదుర్కొన్నప్పుడు షాట్ సెలెక్షన్ విషయంలో ఇబ్బంది పడ్డాడు. ఈ రోజు తన బలాలను నమ్ముకొని చెలరేగాడు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశాడు.

# ధోని ఐపీఎల్ నుంచి రిటైర్ కానున్నాడా?

మహేంద్ర సింగ్ ధోని అన్ని పార్మట్ క్రికెట్ టోర్నీల నుంచి నిష్క్రమించాడు. ఇప్పుడిక అతనికి మిగిలింది ఐపీఎల్ మాత్రమే. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వెన్నంటిగా, కుడిభుజంగా ఉంటూ వస్తున్న ఎంఎస్ ధోని ఎప్పుడు సడెన్ సర్‌ప్రైజ్ ఇస్తాడో తెలియని పరిస్థితి. రిటైర్మెంట్ ఆలోచన లేదన చెబుతున్నా ఆకస్మిక నిర్ణయాలు అతనికి కొత్త కాదు.టీమ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ఒక్కొక్క క్రికెట్ ఫార్మట్ నుంచి వైదొలగిన విధానం అందర్నీ ఆశ్చర్య పరుస్తూనే సాగింది. కెప్టెన్ గా మంచి కెరీర్ కొనసాగుతుండగానే 2014 డిసెంబర్ నెలలో టెస్ట్ ఫార్మట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆ తరువాత 2020 ఆగస్టు 15న వన్డే, టీ20 ఫార్మట్‌కు గుడ్ బై చెప్పి అందరికీ షాక్ ఇచ్చాడు. వన్డే, టీ20 ఫార్మట్‌కు వీడ్కోలు పలకడం మాత్రం నిజంగా అందరికీ షాక్ ఇచ్చింది. అప్పట్నించి చెన్నై ఐపీఎల్ టీమ్ తరపున ఆడుతూనే ఉన్నాడు. ఐదేళ్లుగా మరో నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికీ తనలో ఆదే సత్తా, కీపింగ్ సామర్థ్యం ఉందని నిరూపిస్తూనే ఉన్నాడు. మూడేళ్ల క్రితం మాత్రం ఐపీఎల్ ఫ్రాంచైజీ కెప్టెన్సీ వదులుకున్నాడు. ఇప్పటికీ 43 ఏళ్ల వయస్సులో బ్యాటింగ్ పరంగా రాణించలేకున్నా కీపింగ్‌లో తనకెవరూ సాటిలేరని నిరూపిస్తున్నాడు. ఎంతకాలం ఇంకా కొనసాగుతాడంటే సీఎస్కే టీమ్ ఉన్నంతవరకూ అని చెప్పేవాళ్లున్నారు. సీఎస్కే యాజమాన్యం ధోనీని తప్పించే సాహసం చేయదనేది చాలా మంది నమ్మకం. ఐపీఎల్ టోర్నీలో అత్యంత పెద్ద వయస్సు కలిగిన ఆటగాడు ధోనీ మాత్రమే. అందుకే అందరి దృష్టీ ఎప్పుడూ ధోనీపై ఉంటుంది.అందరూ ఆతని రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్న తరుణంలో స్వయంగా ధోనీ స్పందించాడు. ఇప్పట్లో తన రిటైర్మెంట్ లేదని చెప్పేశాడు. తానిక ఐపీఎల్ ఆడాలా వద్దా అనేది నిర్ణయించుకునేందుకు మరో 10 నెలల సమయం ఉందని చెప్పాడు. జూలైతో 44వ ఏట అడుగుపెట్టనున్న తాను తన శరీరం ఎలా సహకరిస్తే అలా చేస్తానన్నాడు. అయితే ఎంత కూల్‌గా ఆడతాడో అతని నిర్ణయాలు కూడా అంతే కూల్‌గా ఉంటాయి. అందుకే ఐపీఎల్ రిటైర్మెంట్ ప్రకటన ఎప్పుడు ఉంటుందనేది అందరికీ ఆసక్తిగానే మారింది.



గురువారం,
10 ఏప్రిల్ 2025

తెలంగాణ తెలుగు-వెలుగు — తెలుగు జాతీయ దినపత్రిక — ప్రతిక్షణం ప్రజల పక్షం





# ఎన్టీఆర్,ప్రశాంత్ నీల్ కాంబో 22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

# అవును..నేను ఒంటరినే: తమన్నా

అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. ’ఓదెల 2’ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు– ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. ‘మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. ‘జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన ’ఓదెల రైల్వేస్టేషన్’కు కొనసాగింపుగా ’ఓదెల 2’ సిద్ధమైంది. ఇందులో తమన్నా శివశక్తిగా కనిపించనున్నారు. అశోక్ తేజ దర్శకుడు. 17న ఈ సినిమా విడుదల కానుంది.






# అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది

సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన ’గుడ్ బ్యాడ్ అగ్లీ’ ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. ’గుడ్ బ్యాడ్ అగ్లీ’ తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు‘ అని చెప్పారు. అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ’గుడ్ బ్యాడ్ అగ్లీ’ కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన –ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు–కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని ’గాడ్ బ్లస్ యూ’ అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది.

# వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్



గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు బైరవ కోన మినహా మిగిలినవన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి–ట్టైనట్లు– టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు– టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు– సమాచారం.



## ఆసుపత్రిలో కోలుకుంటున్న

# మార్క్ శంకర్..

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు.అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను విడుదల చేశారు కుటుంబసభ్యులు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం.


# లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్

అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ’లెనిన్’. అక్కినేని నాగార్జున, సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా ’లెనిన్’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు– క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు– సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.,



## అదృష్టం తలుపు తట్టింది.. కాని ఈ డైరెక్టర్స్ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు..!

సినిమా ఇండస్ట్రీలో రాణించాలి అంటే టాలెంట్‌తో పాటు అదృష్టం కూడా ఉండాలి అంటారు. కొందరు దర్శకుల దగ్గర మంచి కథలు ఉన్నా కూడా స్టార్ హీరోల డేట్స్ దొరక్క ఇబ్బందులు పడుతుంటారు. ఒకవేళ దొరికిన కూడా ఏవో అవాంతరాలు వచ్చి ఆ ప్రాజెక్ట్స్ ఆగిపోతుంటాయి. ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇద్దరు డైరెక్టర్స్ అలాంటి పరిస్థితిని ఫేస్ చేస్తున్నారు. వారిద్దరు ఎవరో కాదు హరీష్ శంకర్, క్రిష్ జాగర్లమూడి. వీరిద్దరికి అదృష్టం తలుపు తట్టింది. కాని ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. పవన్ కల్యాణ్‌తో హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్‌సింగ్ మూవీని దక్కించుకుంటే, క్రిష్ జాగర్లమూడి హరి హర వీరమల్లు ని తెరకెక్కించే ఛాన్స్ అందుకున్నారు.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656